

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సంగారెడ్డి

20

శుక్రవారం 4 ఆగస్టు 2017

నల్లవాగు నీటి విడుదల

గురువారం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు నుంచి కుడి, ఎడమ కాల్వలకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నీటిని విడుదల చేశారు. రూ.18 కోట్లతో కాల్వల మరమ్మతు చేపట్టామని ప్రస్తుత ఖరీఫ్‌లో చివరి ఆయకట్టుకు నీరందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.

8

చస్తమన్నా కనికరించరా?

- పరిహారం చెల్లిస్తామని మోసం చేస్తారా
- హైటెన్షన్ విద్యుత్ టవర్ల పనులను అడ్డుకున్నరైతులు
- పసల్‌వాది గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్మికుల నిర్బంధం
- నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్

3

గ్రామీణ ప్రాంతాలకూ వైఫై సేవలు

- 7 నుంచి 10 వరకు ఉచిత సిమ్ మేళా
- బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలకు అంతరాయం
- సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ అనంతరామ్

19



బాలుడికి బూట్లు తొడుక్కోవడంలో సాయపడుతున్న మంత్రి హరీశ్‌రావు

బాలికా విద్యకు పెద్దపీట

- త్వరలో ఇంటర్, డిగ్రీ గురుకుల కళాశాలలు
- ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలో డీఎస్సీ
- కామన్ సర్వీస్ రూల్స్ అమలుకు చర్యలు
- అక్షయ పాత్ర, హరేకృష్ణ ఫౌండేషన్ సేవలు భేష్
- రూ.2.50 కోట్ల వ్యయంతో లక్ష మంది విద్యార్థులకు బూట్ల పంపిణీ
- నీటి పారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు

5

గీత కార్మికులను వేధిస్తే

ఉపేక్షించబోం

- అనవసర కేసులు పెడితే సహించం
- కులవృత్తులకు సర్కారు చేయూత
- డ్రగ్స్‌ని పెంచిపోషించింది టీడీపీ, కాంగ్రెస్సే
- గుడుంబా జోలికి వెళ్లొద్దు
- వారికి దారి చూపిన ఘనత కేసీఆర్‌దే
- కల్తీ విక్రయదారులపై పీడీ యాక్టు
- పెద్ద ఎత్తున ఈత మొక్కలు నాటండి
- మంత్రి హరీశ్‌రావు

భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు గురువారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. అక్షయపాత్ర, హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బూట్లు పంపిణీ చేశారు. ఎక్సైజ్‌శాఖ ఏర్పాటు చేసిన గుడుంబా నిర్మూలన-పునరావాస పథకాన్ని ప్రారంభించారు. జహీరాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.

బహిర్భూమికి అర కిలోమీటరు నడవాల్సిందే



అరకిలోమీటర్ దూరం బహిర్భూమికి వెళ్లివస్తున్న లింగంపల్లి గురుకుల విద్యార్థులు

- విద్యార్థులతో పనులు చేయిస్తున్న సిబ్బంది
- పేరుకే టాయ్‌లెట్లు
- తలుపులు లేని కిటికీలు
- లింగంపల్లి గురుకుల పాఠశాల దుస్థితి

4

గుడుంబా తయారీ మానినా

దక్కని పునరావాసం

- పస్తులుంటున్న పేద కుటుంబం
- పట్టించుకోని గిరిజన సంక్షేమాధికారులు
- కంటతడిపెట్టిన గిరిజన మహిళ

3



పునరావాసం కోసం సంగారెడ్డిలో నిర్వహించిన మంత్రి కార్యక్రమానికి హాజరైన కుటుంబం

ఇంటర్వ్యూ



ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా

ఆర్టీసీ బస్సులు

• నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్

నారాయణఖేడ్ : ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని స్థానిక ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్ తెలిపారు. మెరుగైన సేవలు అందిస్తూనే నష్టాలను తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

నారాయణఖేడ్ డిపోకు ఏ మేరకు నష్టాలు ఉన్నాయి ?

నారాయణఖేడ్ డిపో పరిధిలో గతంలో నష్టాలు అధికంగా ఉండేవి. ప్రస్తుతం వాటిని తగ్గించడానికి అవసరమైన చర్యలు చేపడుతుండడంతో నష్టం రూ. 55 లక్షల వరకు తగ్గింది. నష్టాలను అధిగమించడానికి ఎప్పటికప్పుడు షెడ్యూల్స్‌లో మార్పులను తీసుకొస్తున్నాం.

డిపో పరిధిలో ఎన్ని బస్సులు ఉన్నాయి ?

నారాయణఖేడ్ డిపో పరిధిలో 66 బస్సులు ఉన్నాయి. వీటి ద్వారా 65 షెడ్యూళ్లు నడుపుతున్నాం. ఇందులో 19 అద్దె బస్సులు ఉండగా, 6 సూపర్ లగ్జరీ, 2 డీలక్స్ బస్సులు, మిగతావి ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులుగా ఉన్నాయి.

రోజూ ఎన్ని కిలో మీటర్లు బస్సులు నడుస్తున్నాయి ?

డిపో పరిధిలోని ప్రతి రోజు దాదాపు 28 వేలకు పైగా కిలో మీటర్లు పైగా బస్సులు నడుస్తున్నాయి. వీటి ద్వారా ప్రతి రోజు రూ.6.50 లక్షల వరకు ఆదాయం వస్తుంది.

కొత్త రూట్లలో బస్సులు నడుపుతున్నారా ?

కొత్తగా తిరుపతి, నాందేడ్‌లకు బస్సులు నడపడానికి ప్రతి పాదనలు తయారు చేశాం. ఇటీవల కాలం చెల్లిన బస్సుల స్థానంలో ఆరు కొత్త బస్సులు కూడా వచ్చాయి.

విద్యార్థులకు బస్సు పాసులు ఏ విధంగా ఇస్తున్నారు?

ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల వారికే ఆన్‌లైన్ విధానంతో బస్సు పాసులు ఇస్తున్నాం.

బస్సులను అద్దెకు ఏ విధంగా ఇస్తున్నారు ?

బస్సులను ప్రజల అవసరాలకు అనుగుణంగా అద్దెకు ఇస్తున్నాం. గతంలో కచ్చితంగా 330 కిలో మీటర్లు తిప్పాల్సి ఉండేది. ప్రస్తుతం ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఆరు గంటలు, ఎనిమిది గంటలు, పది గంటలు, ఇరవై నాలుగు గంటలు లేదంటే తక్కువలో తక్కువగా 200 కిలో మీటర్లకు కూడా బస్సులను అద్దెకు ఇస్తున్నాం.

సామాజిక సేవలో యువత

• విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల్లో యువత స్వచ్ఛంద కార్యక్రమాలు
• ఐదు గ్రామాల్లో విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్లు
• బ్యాగులు, స్టేషనరీ అందజేత. ప్రతి ఏటా పోటీ పరీక్షల నిర్వహణ
• ప్రతిభను వెలికితీసేలా చిగురు కార్యక్రమం నిర్వహణ
• ఆదర్శంగా యూత్ ఫర్ సేవా సంస్థ
• అభివృద్ధే ధర్మసేనా యూత్ లక్ష్యం

బ్యాగులు పంపిణీ చేస్తున్న యూత్ ఫర్ సేవా సభ్యులు



జిన్నారం: సామాజికసేవ కోసం యువకులు ఎంతో కృషి చేస్తూ, గ్రామాల్లో చైతన్యం అవగాహన కల్పిస్తూ ఔరా అనిపిస్తున్నారు. కొందరు యూత్ ఫర్ సేవా సంస్థ పేరిట మూడేళ్లుగా మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టగా.. ధర్మసేనా యూత్ సభ్యులు గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

సామాజిక సేవలో యూత్ ఫర్ సేవా

హైదరాబాద్ కేంద్రంగా విద్యార్థులు, ఉద్యోగస్థులు, యువత కలిసి ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ యూత్ ఫర్ సేవా. సంస్థ పేరులో ఉన్నట్లే సేవల కోసమే ఇందులోని యువజనులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టారు. సోలక్‌పల్లికి చెందిన శ్రీశైలంయాదవ్ 2014 సంవత్సరం నుంచి 15 మంది వలంటరీలతో తమ కార్యకలాపాలు ప్రారంభించారు. ఈ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్‌గా ఉన్న శ్రీశైలంయాదవ్ ఆధ్వర్యంలో యూత్ ఫర్ సేవా తరపున విద్యా, వైద్యం, పర్యావరణ రక్షణ అంశాలపై వివిధ కార్య క్రమాలను చేపట్టారు. ఇందుకు పలు పాఠశాలలను వేదికలుగా చేసుకుని విద్యార్థులను చైతన్యవంతం చేస్తున్నారు. విద్యార్థులకు ఆరోగ్య రక్షణ, పర్యావరణ ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించారు. అదే విధంగా మూడేళ్లుగా పలు పాఠశా లల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, ఇతర విద్యా పరికరాల పంపిణీ, క్రీడా, వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వాహణ, బహుమతులు అందజేత చేప ట్టారు. ఇక ఉచితంగా రాళ్లకత్వ, ఊట్ల, దాదిగూడెం, శివానగర్ గ్రామాల పాఠశాల విద్యార్థులకు సంస్థ స భ్యులు ట్యూషన్లు నిర్వహిస్తున్నారు. కాగా సంస్థ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ షేక్‌పేటలోని ఇంజనీరింగ్ కళా శాలలో 'చిగురు' పేరిట ప్రతి ఏటా పోటీ పరీక్షలను నిర్వహిస్తామని యూత్ ఫర్ సేవా జిల్లా కో ఆర్డినేటర్ శ్రీశైలంయాదవ్ తెలిపారు. పాఠశాలలో గురువులు, తల్లిదండ్రుల విషిష్టతను తెలిపేలా గతేడాది దాది గూడెం పాఠశాలలో పాదపూజ పేరిట కార్యక్రమం నిర్వహించామన్నారు. తమ సంస్థ తరపున మండ లంతో పాటు జిల్లాలోనూ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తామని వారు తెలిపారు.

గ్రామానికి అండ

మండలంలోని రాళ్లకత్వ గ్రామానికి చెందిన ధర్మ సేనా యూత్ స్థానిక సమస్యల పరిష్కారం, సామాజిక, విద్య రంగాల్లో అందిస్తున్న సేవలు ప్రశంసనీయం. మండల యువజన సంఘాల అధ్యక్షు డిగా పనిచేస్తున్న రామకృష్ణ ఆధ్వర్యంలో రాళ్లకత్వలోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. ఇక్కడ ధర్మసేన యూత్ పేరిట ఏర్పాటు చేసిన యువజన సంఘం ఆధ్వర్యంలో గతేడాది స్థానిక చెరు వుకు గండిపడగా స్వచ్ఛందంగా యువకులు పూడ్చే శారు. ప్రతి ఏటా పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీల నిర్వాహణ, స్వచ్ఛభారత్, హరితహారం కార్య క్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సంఘం ఆధ్వర్యం లోనే ప్రజల కోసం ఒక బస్టాండ్ నిర్మించడం విశేషం. గ్రామానికి ఏ సమస్య వచ్చినా.. ప్రజా ప్రతినిధులకు సహకరిస్తూ పరిష్కరించడంలో యూత్ సభ్యులు పా ల్గొంటున్నారు. ఇలా యువకులు స్వచ్ఛందంగా సేవ చేయడాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

సేవే లక్ష్యం



గ్రామాల అభి వృద్ధిలో సహకారం, సమాజ సేవే లక్ష్యంగా యూత్ ఫర్ సేవా సంస్థ పని చేస్తున్నది. మా సంస్థ ఉమ్మడి జిల్లా పరిధిలో కార్యకలాపాలు చేపడుతుంది. జిన్నారం మండ లంలోని ఐదు గ్రామాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- శ్రీశైలంయాదవ్, జిల్లా కో ఆర్డినేటర్

సామాజిక సేవే లక్ష్యం



మండలంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో సామాజిక సేవ చేయడమే మా లక్ష్యం. ముందుగా సొంత గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపట్టాం. మండల సంఘాల ఆధ్వర్యంలోను పలు కార్యక్రమాలు చేపడతాం.

- రామకృష్ణ, మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు







పోటీ పరీక్షల విజేతలకు సరిఫికేట్స్ అందజేత..., పాఠశాలలో ఆరోగ్యంపై అవగాహన..., చెరువు గండిని పూడ్చేస్తున్న యువకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఉద్యోగపర్వం

• టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాలు



నర్సాపూర్‌రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. సర్వీస్ రూల్స్, జోనల్ వ్యవస్థను కొనసాగిస్తూ మూడంచెల విధానంతో ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి. పండిట్, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సెమీరెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి. స్పెషల్ టీచర్స్‌గా పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలి. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులు, డీఈవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఎంఆర్సీ కార్యాలయంలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలి. అన్ని పాఠశాలలకు స్థల విస్తీర్ణ పరిధిని నిర్ణయిస్తూ రెవెన్యూ అధికారులు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి. సీపీఎస్ విధానం రద్దు కోసమే పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టాం. నిరసనలు, వినతిపత్రాలతో అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. జిల్లాలో ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా టీపీటీఎఫ్ ముందుండి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నది.

శ్రావణ మాసం... ప్రతి రోజూ ప్రత్యేకమే



కోహెడ: పవిత్ర మాసాల్లో శ్రావణం ఒకటి. శ్రావణ మాసంలో సోమ, మంగళ, శుక్రవా రాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. మొదటి సోమవారం పాడ్యమితో ప్రారంభమవుతుంది. సోమవారం ఆది దేవత జొడేశ్వరికి పూజలు చేస్తే సత్ఫలితాలు లభిస్తాయి. ఈ మాసంలో ఒక్కో రోజు ఒక్కో దేవుడిని పూజిస్తారు. సోమవారం శివునికి అభిషేకం, మంగళవారం మంగళగౌరి వ్రతం, బుధవారం అయ్యప్పస్వామి, విఠలుడికి పూజలు, గురువారం సాయి బాబా, గురుదేవుడికి ఆరాధన పూజలు, శుక్రవారం లక్ష్మీదేవి, తులసీకి, శనివారం ఆంజనే యుడు, వెంకటేశ్వరుడు, శనేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రావణ మాసంలో రెండో సోమవారం శుక్లాష్టమి ఆదిదేవత, అష్టమాతృలకు ఫలము, దుర్గతి నాశనం, మూడో సోమవారం పౌర్ణమి, ఆదిదేవుడు చంద్రుడు ఈ రోజు పూజలు చేయడం ద్వారా ధన, ధాన్య ఆయురారోగ్యాలు భోగ భాగ్యాలు కలుగుతాయి ఆ రోజు అన్నా చెల్లెల్ల అనుభందానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిర్వహిస్తారు. నాల్గో సోమవారం బహుళసప్తమి సూర్యభగవానుడికి పూజలు చేయడం ద్వారా ఆయురారోగ్య ప్రాప్తి కలుగుతుంది. ఈ మాసం శభముహుర్తాలకు అనుకూలం. నెల రోజుల పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తే మంచి జరుగుతుంది. ప్రతి ఒక్కరూ శ్రావణ మాసంలో శివుడికి అభిషేకం చేయడం ఎంతో శ్రేష్టం.

దివ్యాంగుడి ఆత్మహత్యకు కారకులైన

నలుగురికి జైలు

• ఐదేళ్ల 10 నెలల శిక్ష



జైలు శిక్ష పడిన నేరస్తులు

పుల్‌కల్ : ఓ వ్యక్తి మరణానికి కారణమైన నలుగురికి జైలు శిక్ష విధిస్తూ జోగిపేట మున్సిఫ్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం.వాణి తీర్పు చెప్పారని పుల్కల్ ఎస్ఐ బి.సత్యనారాయణ తెలిపారు. ఈ సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చౌటకూర్ గ్రామానికి చెందిన వికలాంగుడైన తవ్వల రమేశ్ (20) జూన్ 3, 2015న కిరాణ దుకాణం తెరిచేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన డకన్ల నర్సింలు, బాయికాడి అంజయ్య, శ్రీశైలం, సంగమ్మ ఎలియాస్ సుగుణమ్మలు నానా బూతుమాటలు తిట్టారు. 'అవిటివాడివి నీవు బతుకడం ఎందుకురా' అంటూ దుర్భాషలాడారు. బూతు మాటలను తాళలేక రమేశ్ ఏడుచుకుంటూ వెళ్లి అదే రోజు రాత్రి ఇంట్లో వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. ఈ ఘటనపై అప్పట్లో పైన పేర్కొన్న నలుగురిపై ఐపీసీ 84, 306, 423, 504 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన జోగిపేట మున్సిఫ్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం.వాణి నిందితులకు ఐదేళ్ల 10 నెలల జైలు శిక్ష, రూ.12 వేలు జరిమాన విధిస్తూ బుధవారం తీర్పును వెలువరించారని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

మనస్తాపంతో యువకుడిఆత్మహత్య

కోహెడ: మండలంలోని తంగళ్లపల్లి గ్రామానికి చెందిన యాటెల్లి రవి (26) అనే యువకుడు భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురై గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవికి మూడు నెలల క్రితం సోనా అనే యువతితో వివాహం జరిగింది. ఆషాఢ మాసం కావడంతో తన తల్లిగారి ఇంటికి వెళ్లింది. రవి పలు మార్లు ఫోన్ చేసి స్పందించలేదు. దీంతో రవి తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు.

చస్తామంటే కూడా కనికరం లేదా ?

• పరిహారం ఇస్తామని మోసం చేస్తారా ?

• పనులను అడ్డుకుని జీపీలో నిర్బంధించిన రైతులు



కార్మికులను నిర్బంధించిన రైతులు

సంగారెడ్డి రూరల్ : తాము చస్తే గాని నష్టపరిహారం ఇవ్వరా అని రైతులు విద్యుత్ టవర్ల వద్ద పనులు చేస్తున్న కార్మికులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో బంధించారు. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామంలో 400, 765 హైటెన్షన్ స్తంభాలు వేసిన టవర్ల వద్ద వెల్డింగ్ పనులు చేస్తున్న వారిని అడ్డుకుని ట్రాక్టర్‌ను, కార్మికులను గ్రామ పంచాయతీలో నిర్బంధించి తమ పంటలను నాశనం చేసినందుకు పరిహారం ఇస్తామని చెప్పి మోసగించారని పరిహారం ఇచ్చేంత వరకు పనులు జరగనివ్వమని అడ్డుకున్నారు. తమ పంట పొలాల్లో విద్యుత్ టవర్లు వేతడం వల్ల వేసిన పంటలు పాడయ్యాయని, తిరిగి సాగు చేసేందుకు కూడా పనికిరాకుండా పోయాయన్నారు. విద్యుత్ స్తంభాల వద్ద నిలబడితే కరెంటు షాక్ కొడుతున్నదని ఆందోళన చెందుతున్నారు. తమ పంటల్లో వేసిన ఒక్క టవర్‌కు రూ. 4.50 లక్షలు ఇస్తామని చెప్పిన అధికారులు తమకు కేవలం రూ.18 వేలు మాత్రమే ఇచ్చి మోసగించారన్నారు. గతంలో తమకు పరిహారం ఇవ్వాలని విద్యుత్ టవర్లపైకి ఎక్కి, పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేసుకునేందుకు ప్రయత్నించినా తమపై కనికరం లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అన్నం పెట్టే అన్నదాతలంటే ఎందుకంత నిర్లక్ష్యమని కన్నీరు మున్నీరవుతున్నారు.తమకు పరిహారం ఇచ్చేంత వరకు ఎలాంటి పనులు చేయనివ్వమని తెగేసి చెబుతున్నారు.

పట్టించుకోవడం లేదు

- పిల్లొట్ల రాములు, రైతు ఫసల్‌వాది



తనకున్న 4 ఎకరాల భూమిలో పంట సాగు చేసుకున్నదంతా తొక్కి పాడుచేశారు.తమకు పరిహారం ఇస్తామని చెప్పి స్తంభాలు వేసిన తరువాత ఇవ్వకుండా పట్టించుకోవడం లేదు.

మా పొట్ట కొట్టకండి సారూ

- చాకలి నర్సింలు, రైతు ఫసల్‌వాది



మా పంటపొలంలో స్తంభాలు వేసి పొట్ట కొట్టకండి సారూ. ఇస్తామన్న డబ్బులు ఇచ్చి తమకు న్యాయం చేయండి. లేకపోతే మాకు చావే దిక్కు. మాకు డబ్బులు ఇచ్చే వరకు పనులు చేయనివ్వం.

పునరావాసం అందక పస్తులుంటున్న పేద కుటుంబం

● పట్టించుకోని గిరిజన సంక్షేమ అధికారులు

● కంటతడిపెట్టిన గిరిజన మహిళ



విలపిస్తున్న బుజ్జీబాయి

సంగారెడ్డి టౌన్ : గుడుంబా తయారీ, విక్రయాలు మాని, కేసుల నుంచి విముక్తి పొందిన వారందరికీ పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే 9 సంవత్సరాల క్రితం గుడుంబా తయారు చేస్తూ 9 కేసుల్లో జైలుకెళ్లిన ఓ వ్యక్తి ప్రస్తుతం గుడుంబా తయారీని మాని కూలీ నాలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పునరావాసం అందకపోవడంతో ఆ కుటుంబం పస్తులుంటున్న ఉదంతమిది. వట్‌పల్లి గిరిజన తండాకు చెందిన దేవీసింగ్ బుజ్జీబాయి దంపతులకు ఐదుగురు ఆడపిల్లలున్నారు. ప్రస్తుతం పెద్దకూతురు కృష్ణవేణి ఇంటర్మీడియెట్, రెండో కూతురు ధనలక్ష్మి పదోతరగతి, మూడో కూతురు కామేశ్వరి ఏడవ తరగతి, నాలుగవ కూతురు చందన రెండో తరగతి, ఐదవ కూతురు చిన్నమ్మ ఒకటవ తరగతి చదువుతున్నారు. అయితే గుడుంబా తయారీని మానిన దేవీసింగ్, బుజ్జీబాయిలు తమ పిల్లలను మెదక్ జిల్లా అల్లాదుర్గంలో చదివిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. అల్లాదుర్గంలో భార్యాభర్తలు కూలీ పని చేసుకుటంటూ ఐదు మంది ఆడపిల్లలను పోషిస్తూ, చదివిస్తున్నారు. అయితే 9 సంవత్సరాలుగా గుడుంబా తయారీలో దేవీసింగ్‌పై 9 కేసులు నమోదు కాగా 8 కేసులు కొట్టివేశారు. ఒక్క కేసు నడుస్తున్నది. తన భర్తకు పునరావాసం కల్పిస్తామని హామీ ఇవ్వడం వల్లే గుడుంబా తయారీకి స్వస్తి పలికారని, ప్రభుత్వం మాత్రం తమను పట్టించుకోవడం లేదని దేవీసింగ్ భార్య బుజ్జీబాయి ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కోసం గత మూడు నెలలుగా సంగారెడ్డిలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. గురువారం సంగారెడ్డిలో గుడుంబా తయారీని మానిన వారికి పునరావాసం కింద మంత్రి హరీశ్ రావు ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు తెలుసుకుని వచ్చామని, ఇక్కడికి వచ్చాక లీస్టులో తమ పేరు లేదని అధికారులన్నారని బుజ్జీబాయి తనగోడు వెళ్లబోసుకుంది..

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

అక్కడి విద్యార్థులకన్నీ సమస్యలే

- బహిర్భూమికి వెళ్లాలంటే అర కిలోమీటరు దూరం నడవాలి
- విద్యార్థులతో పనులు చేయిస్తున్న సిబ్బంది
- నిరుపయోగంగా మారిన టాయిలెట్లు
- తలుపులు లేని కిటికీలు
- లింగంపల్లి గురుకుల పాఠశాల దుస్థితి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి: విద్యలో రాణించాలనుకుని వచ్చిన విద్యార్థులకు అక్కడ అన్నీ సమస్యలే. నీటి వసతి ఉన్నా టాయ్‌లెట్లు సరిగా లేవు. బహిర్భూమి కోసం పొలాల్లోకి వెళ్లాలి. కిటికీలకు తలుపులు లేవు. ఫలితంగా దోమల బెడద. వీటికి తోడు విద్యార్థలతోనే సిబ్బంది ఇతరత్రా పనులు చేయిస్తున్నారు. అదే మునిపల్లి మండలం లింగంపల్లి గురుకుల పాఠశాల.

ముప్పై ఏళ్ల కిందట నిర్మించిన ఈ గురుకుల పాఠశాల గతమెంతో ఘనమనే చెప్పవచ్చు. అప్పట్లో ప్రభుత్వపరంగా ఏర్పాటైన ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు ఎందరో వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు మాత్రం సమస్యలు తప్పడంలేదు.



దెబ్బతిన్న పైపులను మరమ్మతు కోసం తీసుకెళ్తున్న విద్యార్థులు

ఐదు నుంచి పదో తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 480 మంది విద్యార్థులున్నారు. వీరి కోసం 14 టాయ్‌లెట్లున్నాయి. అయితే.. పాఠశాల భవనం, టాయ్‌లెట్లను నిర్మించి ముప్పై ఏళ్లు దాటిపోవడంతో నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు బహిర్భూమి కోసం పాఠశాల వెనుక భాగాన అరకిలోమీటరు దూరంలోని పంట పొలాల్లోకి వెళుతున్నారు.



కిటికీలకు తలుపులు లేని లింగంపల్లి గురుకుల పాఠశాల

విద్యార్థులు బహిర్భూమి కోసం వస్తుండడంతో పంటలు దెబ్బ తింటున్నాయని రైతు నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల విద్యార్థుల వల్లే తన రెండెకరాల పొలం పాడయ్యిందని వాపోయాడు.

స్నానాలూ ఆరుబయటే

విద్యార్థులు స్నానాలను కూడా పాఠశాల వెనుక ఆరుబయటే చేయాల్సి వస్తున్నది. నీటి వసతి ఉన్నప్పటికీ టాయ్‌లెట్లు సక్రమంగా లేని కారణంగా స్నానాలు బయట చేయాల్సి వస్తున్నదని విద్యార్థులు వాపోయారు. పాఠశాల కిటికీలకు తలుపులు లేకపోవడంతో దోమల బెడద ఎక్కువయ్యిందని విద్యార్థులు వాపోతున్నారు. వారు కూర్చోవడానికి బెంచీలు, కుర్చీలు కూడా సరిపడా లేవు. ఇలాంటి సమస్యలతో సహవాసం చేస్తున్న విద్యార్థులతో అక్కడి సిబ్బంది ఇతరత్రా పనులు చేయిస్తున్నారు. పాఠశాలలో దెబ్బతిన్న పైపులను మరమ్మతు చేయించడానికి అర కిలోమీటర్ దూరంలోని వర్క్‌షాప్‌నకు మోయించారు. చదువుకోవడానికి గురుకుల పాఠశాలలో చేరిన విద్యార్థులు ఈ రకమైన ఇబ్బందులతో విద్యలో ఎలా రాణిస్తారో, భవిష్యత్తుపై ఏమేరకు భరోసా ఉంటుందో పాలకులకే తెలియాలి.

హామీలను అమలుచేయమంటే విరుచుకుపడతారా?

- ప్రశ్నించే వారిపై నియంతలా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదు
- సరళీకృత ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తాం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్క రాములు

సంగారెడ్డి రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే ప్రతిపక్షాలపై విరుచుకుపడతారా అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చుక్క రాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డిలోని కేకే భవన్‌లో గురువారం నిర్వహించిన సీపీఎం మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే వారిపై రాష్ట్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తూ ప్రతిపక్షాల నోళ్లు మూయించేందుకు పోలీసులతో దాడులు చేయిస్తున్నదని విమర్శించారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తయినా ఇంతవరకు హామీలు నెరవేర్చడం లేదన్నారు. సామాజిక వర్గాలు అభివృద్ధి చెందకుండా సామాజిక న్యాయం జరగదని, కార్మికులందరికీ కనీస వేతనాలు రూ.18వేలు అందించాలని, కాలపరిమితి ముగిసిన జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. దేశంలో సీపీఎం, వామపక్ష శక్తులు ఏకమై సరళీకృత ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటాలు చేస్తామని రాములు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజయ్య, జయరాజ్, మాణిక్యం, రాంచందర్, సాయిలు, యాదవరెడ్డి, మహిపాల్, నర్సింహారెడ్డి, మొగులయ్య, వెంకటరాజం, కృష్ణ, దశరథ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చుక్క రాములు

జిల్లాలో కొత్తగా 15 సహకార బ్యాంకుల ఏర్పాటు

- 'ఏ' క్లాస్ బ్యాంకుగా డీసీసీబీ
- గత ఏడాది రూ.323 కోట్ల పంట రుణాలు
- గ్రామాల్లో గృహ రుణాలు
- స్వయం సహాయక సంఘాలకు, చిరు వ్యాపారులకు రుణాలు
- ఉమ్మడి మెదక్ డీసీసీబీ సీఈవో మంచె శ్రీనివాస్

జగదేవ్‌పూర్: ఉమ్మడి మెదక్ జిల్లాలో నూతనంగా 15 సహకార బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రం సహకార బ్యాంకు సీఈవో మంచె శ్రీనివాస్ తెలిపారు. జగదేవ్‌పూర్‌లో కొత్తగా ప్రారంభించిన సహకార బ్యాంకును గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఎనిమిది బ్యాంకు శాఖలు ప్రారంభం కాగా, మరో 7 శాఖలను ఈ నెలాఖరు వరకు ప్రారంభిస్తామన్నారు. గత ఏడాది రూ.323కోట్ల పంట రుణాలివ్వగా, కొత్తగా రూ.42కోట్ల రుణాలు అందించామన్నారు. మొత్తం రూ.480కోట్లను రుణాల కింద ఇవ్వగా, రూ.750కోట్ల టర్నోవర్ కావడంతో డీసీసీబీని 'ఏ' క్లాస్ బ్యాంక్‌గా గుర్తించామని ఆయన పేర్కొన్నారు. కాగా భూమిలేని సన్నకారు రైతులను ప్రోత్సహించడానికి పాడి పరిశ్రమకు రుణాలిస్తున్నామని చెప్పారు. నాబార్డు సహకారంతో విజయ డెయిరీతో టైఅప్ చేసుకొని గ్రూపులుగా ఏర్పాటుచేసి రుణాలివ్వడం జరుగుతుందని, సిద్దిపేట జిల్లాలో 3500 గ్రూపులకు రూ.30కోట్ల రుణాలిచ్చామని సీఈవో శ్రీనివాస్ వివరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు కూడా రుణాలిస్తున్నామన్నారు. చిరువ్యాపారస్తుల కోసం 'స్వయంకృషి' పథకాన్ని ప్రవేశపెట్టామని, ఈ పథకం ద్వారా చిన్న వ్యాపారులకు రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు రుణాలిస్తామని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గృహ రుణాలు, విదేశాలలో ఉన్నత చదువుల కోసం రుణాలిస్తామన్నారు. సహకార బ్యాంకులలో డిజిటల్ లాకర్లు ఏర్పాటు చేశామన్నారు.

ఈ సమావేశంలో డీసీసీబీ జనరల్ మేనేజర్లు వెంకటేశం సంపత్‌కుమార్, డీజీఎం శ్రీనివాస్, బ్రాంచి మేనేజర్ నాగభూషణం తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఈవో శ్రీనివాస్

మంత్రి హరీశ్‌రావు ఔదార్యం

- క్రికెటర్ కమ్రుద్దీన్ తండ్రికి లక్ష నగదు అందజేత

జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలోని ఘర్‌దాబా వద్ద మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువ క్రికెటర్ కమ్రుద్దీన్ అలియాస్ సద్దాంకు వైద్య ఖర్చుల నిమిత్తం అతని తండ్రి ఇస్మాయిల్‌కు మంత్రి హరీశ్‌రావు గురువారం లక్ష రూపాయల నగదును అందజేశారు. హైదరాబాద్‌లోని న్యూలైఫ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కమ్రుద్దీన్ ఆరోగ్య పరిస్థితిని మంత్రి హరీష్‌రావు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగుపడేంత వరకు పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని కమ్రుద్దీన్ కుటుంబీకులకు మంత్రి భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్ తదితరులున్నారు.



కమ్రుద్దీన్ వైద్యానికి ఆర్థికసాయాన్ని అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

ఆగని కార్మికుల ఆందోళన

రైతుల అవస్థలు

- నిరసన వీడని విద్యుత్ కార్మికులు
- నిలిచిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు
- పంటలెండిపోయి ఆవేదన చెందుతున్న రైతులు



తూప్రాన్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను దింపుతున్న రైతులు

మెదక్ రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తు కార్మి కుల ఆందోళనతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోతే టీఆర్ కేంద్రాల వద్దకు తీసుకొచ్చి అన్ని పనులు రైతులే చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కాంట్రాక్టు కార్మికులు దీక్షలో ఉండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాల్లో కాంట్రా క్టు కార్మికులు మూడ్రోజులుగా నిరసన బాట పట్టారు. జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్, పాపన్నపేటలో మరమ్మతు కేంద్రాలు న్నాయి. ఇందులో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం క్రమబద్ధీకరించకపోవడంతో వారు నిరసనబాట పట్టారు. జిల్లాలో ఐదు కేంద్రాల్లో 160 మంది కాంట్రాక్టు కార్మికులున్నారు. 28ఏళ్లుగా పనులు చేస్తున్నా.. ప్రభుత్వం మాపై వివక్ష చూపిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాకు న్యాయం చేసేవరకు ఆందోళన విరమించమనిని పీఆర్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు

కార్మికుల ఆందోళన కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ మర మ్మతులు నిలిచిపోయాయి. వర్షాలు సమృద్ధిగా కురియకపోవడం వల్ల బోరుబావుల ఆధారంగానే సాగు సాగుతోంది. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు తీసుకొచ్చిన రైతులకు అందుబాటులో ఉన్నవాటిని అధికారులు అందజేసు న్నారు. ట్రాక్టర్లలో తీసుకొచ్చిన వాటిని కిందకు దింపడం, ట్రాక్టర్లలోకి ఎక్కించుకోవడం రైతులే చేయాల్సి వస్తోంది. రోలింగ్ స్టాక్ అందుబాటులో ఉండడంతో వాటితో ప్రస్తుతం సర్దుబాటు చేస్తున్నా మరో రెండు రోజుల్లో మర మ్మతు కేంద్రాల్లోని రోలింగ్‌స్టాక్ కొరత ఏర్పడనుంది.

ఒక్కరోజే తూప్రాన్‌కు 5 ట్రాన్స్‌ఫార్మర్లు

తూప్రాన్: తూప్రాన్ కేంద్రంలోని నిల్వలు మంగళవారం వరకు పంపిణీ చేశారు. గురువారం ఒక్కరోజే కాళ్లకల్ నుంచి 2, వెల్దుర్తి (రామాంతపూర్) నుంచి 2, శివ్వంపేట (కొత్తపేటతండా) నుంచి ఒకటి కాలిన ట్రాన్స్‌ఫార్మర్‌ను కేంద్రానికి తీసుకొచ్చారు. ఇక్కడ నిలువలు లేకపోవడంతో రైతులు దిగాలు పడుతున్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

పేదల ఆత్మగౌరవానికే సంక్షేమ పథకాలు

• రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

జహీరాబాద్: పేదల్లో ఆత్మగౌరవం నింపేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారన్నారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి పేదరికాన్ని మిగిల్చిందన్నారు. గురువారం నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన అనంతరం స్థానిక రాయల్ కోర్టు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రభుత్వాస్పత్రులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. గత వర్షాకాలంలో వరదల్లో మృతి చెందిన కోహీర్ ప్రాంతానికి చెందిన ముగ్గురికి, జహీరాబాద్ మండలం రంజోల్‌లో చనిపోయిన ఒకరికి రూ.4.16 లక్షల చెక్కులను అందజేయశామన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజలకు అనుకూలంగా ఉండేందుకు ఆర్డీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. రూపాయికి కిలో బియ్యం, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాలు చేయించుకున్న వారికి కేసీఆర్ కిట్ల పంపిణీయే మూడు విడతలుగా రూ.12 వేలు అందజేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆస్పత్రిల్లోని ప్రతి పడకకూ రూ.5 వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఎంపీ బీబీపాటిల్ మాట్లాడుతూ మూడేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండీ ఫరీదుద్దీన్, జేసీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో అబ్దుల్‌అహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ షబానాబేగం, ఏఎంసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, ఎంపీపీ చిరంజీవిప్రసాద్, జడ్పీటీసీలు కిషన్‌రావువార్, స్రవంతి అరవింద్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మల్కాపురం శివకుమార్, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 1582 మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు

ఉమ్మడి మెదక్ జిల్లాలో జహీరాబాద్ నియోజకవర్గానికే అత్యధికంగా కల్యాణలక్ష్మి, షాదిముబారక్ సంక్షేమ పథకం అందిందన్నారు. ఇప్పటి వరకు 1582మంది లబ్ధిదారులకు రూ.8.75 కోట్లను అందజేశామన్నారు. నియోజకవర్గంలోని న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్, జహీరాబాద్ మండలాల్లోని 434 మంది లబ్ధిదారులకు రూ.2.44 కోట్ల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

జీవో నంబర్ 58, 59తో 832 మందికి లబ్ధి

జీవో నంబర్ 58, 59తో 832మందికి లబ్ధి చేకూరిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎంతో కాలం నుంచి ప్రభుత్వ స్థలాల్లో ఉన్నప్పటికీ వారికి పట్టాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలన్న లక్ష్యంతోనే క్రమబద్ధీకరణ జీవో విడుదల చేశామన్నారు. 58జీవో ద్వారా 677 మంది, 59 జీవో ద్వారా 155 మందికి లబ్ధిచేకూరినట్లు తెలిపారు.

జహీరాబాద్‌కు డయాలసిస్ సెంటర్

జహీరాబాద్ ప్రాంతీయ ఆస్పత్రిలో పది పడకల ఇన్టెంటివ్ కేర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాకు 4 డయాలసిస్ సెంటర్లు ప్రారంభమయ్యాయని అందులో ఒకటి జహీరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గతంలో ఏ ఒక్క ఆస్పత్రిలో ఐసీయూ యూనిట్లు లేవని, ప్రస్తుతం అన్ని ఆస్పత్రిల్లో ఐసీయూ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే జహీరాబాద్ ఆస్పత్రికి ఐసీయూ యూనిట్ మంజూరు చేశామన్నారు. అనంతరం ఆస్పత్రిలోని ఐసీయూ యూనిట్‌ను సందర్శించారు.



జహీరాబాద్ ప్రాంతీయ ఆస్పత్రిలో ఐసీయూను పరిశీలిస్తున్న మంత్రి

బాలికా విద్యకు పెద్దపీట

• అక్షయ పాత్ర, హరేకృష్ణ ఫౌండేషన్ సేవలు భేష్
• నీటి పారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, హాజరైన విద్యార్థినులు

సంగారెడ్డి అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్యకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. అక్షయ పాత్ర, హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు, రెండు జతల దుస్తులు అందజేస్తున్నామన్నారు. బాలికల విద్య కోసం రాష్ట్రంలో త్వరలో ఇంటర్, డిగ్రీ గురుకుల కళాశాలలు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. అమ్మాయిలు బాగా చదువుకుని తల్లిదండ్రులపై ఆధారపడకుండా స్వతహాగా ఉద్యోగం సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 500 రెసిడెన్షియల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది నుంచే జిల్లా కేంద్రాల్లో అర్బన్ కస్తూర్బా ఇంగ్లిష్ మీడియం పాఠశాలలను ప్రారంభించుకున్నామని తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూడలేక ప్రతి పాఠశాలకు రూ.2.10 లక్షలతో టాయిలెట్స్, రూ.2.50 లక్షలతో కిచెన్‌షెడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి హైస్కూల్‌కి ఒక డిజిటల్ క్లాస్ రూమ్, రూ.50 వేల అదనపు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.600 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని విద్యార్థులందరికీ సన్నబియ్యంతో మధ్యాహ్నభోజనం అందిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగేందుకు జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్‌కన్నన్ ప్రతి నెలా ఒక అంశంలో వ్యాసరచన పోటీలు, పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను త్వరలో డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నామన్నారు. అలాగే కామన్ సర్వీస్ రూల్స్ అమలు చేసి త్వరలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టంచేశారు. సామాజిక బాధ్యతతో హరేకృష్ణ, అక్షయపాత్ర ట్రస్టు ముందుకు దూసుకుపోతుందన్నారు. రెండున్నర కోట్ల రూపాయలతో జిల్లాలోని లక్ష మంది విద్యార్థులకు ఉచిత బూట్లు పంపిణీ చేయడంపై ఆయన ట్రస్టును అభినందించారు. అలాగే ప్రతి రోజూ లక్ష మందికి అక్షయపాత్ర ఫౌండేషన్ మధ్యాహ్నభోజనం అందిస్తుందని గుర్తుచేశారు. అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తున్న ట్రస్టుకి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా విప్రో సంస్థ అధినేత నారాయణ సతీమణి సదామణి పటాన్‌చెరులో మోడ్రన్ కిచెన్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకున్నారని చెప్పారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రూ.5కే భోజనం అందిస్తున్న హరేకృష్ణ సంస్థను అభినందించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల అక్షయపాత్ర అధ్యక్షుడు సత్యగౌర చంద్రదానస్వామిజీ మాట్లాడుతూ ప్రతి రోజూ లక్ష మందికి, 800 పాఠశాలల్లోని విద్యార్థులకి, 30 వేల అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకి పౌష్టికాహారం అందజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో సమాజానికి మరిన్ని సేవలను అందిస్తామని ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని 70 వేల మందికి బూట్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ముందుగా పాఠశాల ఆవరణలో మంత్రి హరీశ్‌రావు మొక్కను నాటారు. అనంతరం 'నాది తెలంగాణ' పాటపై విద్యార్థినులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అంతకు ముందు మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్తప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జడ్పీచైర్‌పర్సన్ తదితరులను అక్షయపాత్ర, హరికృష్ణ సంస్థ ప్రతినిధులు సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాణిక్యరాజ్‌కన్నన్, జేసీ వెంకటేశ్వర్లు, డీఈవో విజయకుమారి, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బి.విజయలక్ష్మీరవి, కార్పొరేటర్ పుష్పానగేశ్, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొండల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రజితలీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

గీత కార్మికులను వేధిస్తే ఉపేక్షించబోం

• గుడుంబా జోలికి వెళ్లొద్దు
• వారికి దారి చూపిన ఘనత సీఎందే
• మంత్రి హరీశ్‌రావు



గుడుంబా మహమ్మారిని తరిమివేయాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సంగారెడ్డి అర్బన్ : గౌడ సోదరులను, గీత కార్మికులను వేధిస్తే ఉపేక్షించేది లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఎక్సైజ్‌శాఖ అధికారులను హెచ్చరించారు. సంగారెడ్డిలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయ ఆవరణలో గురువారం ఎక్సైజ్‌శాఖ ఏర్పాటు చేసిన గుడుంబా నిర్మూలన-పునరావాస పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ గీత కార్మికులను, గౌడ సోదరులను జిల్లాలో వేధిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయని, వారిపై అనవసరమైన కేసులు పెడితే సహించేదిలేదన్నారు. గుడుంబా జీవితాల్లో వెలుగులు నింపి, వారు ఆత్మగౌరవంగా బతకాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గుడుంబా బాధిత లబ్ధిదారులకు ఆర్థిక సహాయం కింద రూ.2 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 7,086 మంది గుడుంబా బాధిత లబ్ధిదారులను గుర్తించి వారికి రూ.2 లక్షల చొప్పున రూ.157 కోట్లను మంజూరు చేసిందన్నారు. కేవలం సంగారెడ్డి జిల్లాలో 165 మంది లబ్ధిదారులకు రూ.3.30 లక్షలు ఖర్చు చేస్తుందని తెలిపారు. జీవితంలో డబ్బు ముఖ్యం కాదని వారి ఆత్మగౌరవంగా బతకడమే ముఖ్యమన్నారు. గత ప్రభుత్వాలు గుడుంబా బాధితులపై కేసులు పెట్టి, అరెస్టు చేసి జైలుకు పంపించడమే పనిగా పెట్టుకున్నాయే తప్పా వారి జీవిత బాగోగులు చూసిన పాపాన ఏనాడు పోలేదని విమర్శించారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు డ్రగ్స్‌ని పెంచి పోషించాయని ఆరోపించారు. విద్యార్థుల వరకు డ్రగ్స్ బూతాన్ని పాకించారన్నారు. రాష్ట్రంలో కల్తీ విక్రయాలపై కొత్త చట్టాలు అమలులోకి తెచ్చిందన్నారు. కల్తీ విక్రయదారులపై పీడీ యాక్టు కేసు నమోదు చేసి ఏడాది జైలుకు పంపేలా చట్టాలు రూపొందించిందన్నారు. రాష్ట్రంలో కులవృత్తులను టీఆర్ఎస్ ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు. జనవరి 2015 నుంచి సెప్టెంబర్ 2016 వరకు గుడుంబా బాధిత లబ్ధిదారులకు ప్రస్తుతం ఆర్థిక సహాయం అందించామని, అంతకుముందు గుడుంబా మానేసిన బాధితులకు కూడా సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి దృష్టికెళ్తామన్నారు. దానికి సంబంధించిన నివేదికను తయారుచేయాలని కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో పెద్దఎత్తున ఈత మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కల రక్షణ బాధ్యత సొసైటీలకు అప్పగించాలని సూచించారు. మొక్కలు నాటి వాటి నివేదికలను వారం వారం తమకు పంపాలని ఆదేశించారు. పెద్ద సంఖ్యలో మొక్కలు నాటిన ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐ, ఎస్ఐలకు ఆగస్టు 15న సన్మానిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ 2005 జూలై నెలలోనే సంగారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటిసారిగా 99 శాతం గుడుంబా రహిత నియోజకవర్గంగా ఎంపికైందన్నారు. 2015లో వందశాతం గుడుంబా మహమ్మారిని తరిమికొట్టామని తెలిపారు. జిల్లాలో 165 మంది బాధితులను గుర్తించి వారికి సొంత వ్యాపారాల నిమిత్తం రూ.2లక్షలు ప్రభుత్వం తరఫున అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంతోపాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో గుడుంబా మహమ్మారిని తరిమికొట్టేలా కృషి చేసిన ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌గౌడ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం లబ్ధిదారులకు సొంత వ్యాపారాల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2 లక్షల ఆర్థిక సహాయ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ప్రభాకర్‌రెడ్డి, బీబీ పాటిల్, ఎమ్మెల్సీలు భూపాల్‌రెడ్డి, రాములునాయక్‌లు, ఎమ్మెల్యేలు బాబుమోహన్, భూపాల్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ రాజమణి, కలెక్టర్ మాణిక్యరాజ్‌కన్నన్, జేసీ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ కేపీబీ శాస్త్రి, సూపరింటెండెంట్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలను ప్రారంభించిన మంత్రి

కోహీర్: సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం కవేలి చౌరస్తాలోని రాష్ట్రస్థాయి హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలను గురువారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం కళాశాల భవనంలోని వివిధ తరగతి గదులను ఆయన పరిశీలించారు. కళాశాలలో కోర్సుల వివరాలను, విద్యార్థుల సంఖ్యను, మౌలిక సదుపాయాలు, ఇతర సమస్యలను కళాశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. దిగ్వాల్‌లో మార్కెటింగ్ శాఖ ద్వారా రూ.1.50కోట్లతో నిర్మించిన గిడ్డంగిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్, కలెక్టర్ మాణిక్య రాజ్‌కణ్ణన్, జేసీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో భిక్షపతి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాణిక్‌రావు, ఎంపీపీ అనిత, జడ్పీటీసీ స్రవంతి, నాయకులు పాల్గొన్నారు.



కళాశాలను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్

సినిమాలు

పటాన్‌చెరు	
ఎస్ఎస్‌వీ	పిదా
రుక్మిణి	గౌతమ్‌నంద
రామచంద్రాపురం	
సంగీత	పిదా
జ్యోతి	పిదా

సదాశివపేట	
జ్యోతి	పిదా
మహేశ్వరి	గౌతమ్‌నంద
బొల్లారం	
జ్యోతి	నక్షత్రం

సంగారెడ్డి	
నటరాజ్	గౌతమ్‌నంద
రుక్మిణి	పిదా
సితార	నక్షత్రం
జోగిపేట	
శ్రీవెంకటేశ్వర	పిదా

గొల్లకుర్మల జీవితాల్లో వెలుగులు

• మాంసం ఉత్పత్తులు పెంచేందుకు కృషి • వచ్చే ఏడాది కల్లా సభ్యులందరికీ గొర్రెలు పంపిణీ: అందోలు ఎమ్మెల్యే బాబుమోహన్

పుల్‌కల్: గొర్రెల పంపిణీ పథకం ద్వారా గొల్లకుర్మల జీవితాల్లో వెలుగులు రానున్నాయని అందోలు ఎమ్మెల్యే బాబుమోహన్ అన్నారు. గొర్రెల పంపిణీ పథకం కింద మండలంలోని చక్రియాల, ఉప్పరిగూడెం, ఇసోజిపేట, బస్వాపూర్, సింగూరు, ముదిమాణిక్యం గ్రామాల గొర్రెల కాపరులకు మంజూరైన గొర్రెలను గురువారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం చక్రియాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మాంసం ఉత్పత్తుల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. వచ్చే ఏడాది కల్లా సభ్యులందరికీ గొర్రెలను పంపిణీ చేయనున్నామన్నారు. కాపరులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.6 లక్షలు బీమా వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారన్నారు. వర్షాలు కురుస్తే కొట్టాలు ఊరుస్తున్నాయని అందుకు ఉచితంగా ప్రభుత్వం షెడ్లను ఏర్పాటు చేయించేందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయమై మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్‌తో చర్చించి నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను సహకార యూనియన్ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలోని గొంగ్లూర్ గ్రామ శివారులో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ.2.85 కోట్లతో నిర్మించనున్న ఉప కేంద్రం పరిధిలోకి గొంగ్లూరు, గొంగ్లూరు తండా, గంగోజిపేట, తాడ్దానిపల్లి గ్రామాలకు మేలు చేకూరనున్నది. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ డైరెక్టర్ భూమయ్య, చక్రియాల సర్పంచ్ అందోల్ కృష్ణ, సంఘం అధ్యక్షుడు ఆర్.మల్లేశం, మండల టీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ హయాంలోనే నాణ్యమైన విద్యుత్

జోగిపేట: టీఆర్ఎస్ హయాంలోనే రైతుల సమస్యలు పరిష్కారమవుతున్నాయని బాబుమోహన్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని కొండారెడ్డిపల్లిలో రూ.2.28 కోట్లతో నిర్మించిన నూతన 33/11 కే.వీ సామర్థ్యం గల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందోలు నియోజకవర్గంలో లోవోల్టేజీ సమస్య నివారణ కోసమే పలు విద్యుత్ సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నామన్నారు. టీఆర్ఎస్ హయాంలోనే రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. గతంలో ఉన్న గొలుసుకట్టు కాల్వలను పునరుద్ధరించి సింగూరు నీటిని సేద్యానికివ్వాలని, తద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని తాను భావిస్తున్నానన్నారు. అయితే కొందరూ రైతులు దీనిని వ్యతిరేకిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. పోతిరెడ్డిపల్లి, సంగుపేట గ్రామాల మధ్య ఏర్పడిన ఈ సమస్యను రెండు గ్రామాల రైతులు పెద్ద మనసుతో ఆలోచించి, సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కాల్వలను అడ్డుకుంటే నష్టపోయేది రైతులేనంటూ, అలా చేయకండని ఆయన సలహా ఇచ్చారు. అనంతరం ఆయన ట్రాన్స్‌కో ఎస్ఈతో కలిసి సబ్‌స్టేషన్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నాగభూషణం, చేనేత సహకార సంఘం చైర్మన్ అశోక్, ఎస్ఈ రమేశ్, డీ.ఈ. శ్రీనివాస్, ఏడీఈ నాగరాజు, సర్పంచ్ కాశిదాస్ గౌడ్ పాల్గొన్నారు.



బాబుమోహన్‌ను సన్మానిస్తున్న గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ నాయకులు

వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి

• ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: పట్టణంలోని బస్టాండ్ కాంప్లెక్స్‌కు ఎదురుగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద కాంస్య విగ్రహాన్ని శనివారం ఉదయం 10 గంటలకు మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించబోతున్నారు. అందుకు జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఏర్పాట్లను సమీక్షించారు.

రహదారికి తాత్కాలిక మరమ్మతులు..

అవస్థల్లో ప్రయాణికులు



రహదారికి తాత్కాలిక మరమ్మతు చేయడంతో తేలిన కంకర రాళ్లు

హత్నూర: పల్పనూర్ గ్రామ శివారులో సంగారెడ్డి-నర్సాపూర్ ప్రధాన రహదారిపై రోడ్డు దెబ్బతినగా, అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి చేతులెత్తేశారు. నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో గుంతల వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతే కాకుండా ఇక్కడ ఏర్పడ్డ గుంతల్లో గాయపడి ఎంతో మంది ఆసుపత్రి పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. పలుమార్లు ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

'ప్రభుత్వ విద్యార్థులకు సహకారం అందించాలి'



బొల్లారం పాఠశాలకు ఫర్నిచర్‌ను అందజేస్తున్న సర్పంచ్

జిన్నారం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహకారం అందించేందుకు అందరూ ముందుకు రావాలని బొల్లారం సర్పంచ్ కొలన్ రోజారాణి అన్నారు. గురువారం వీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలకు సంస్థ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి ఫర్నిచర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రోజారాణి, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులే విద్యాభ్యాసం చేస్తున్నారని, వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు ముందుకు రావాలన్నారు. ఫౌండేషన్ తరుపున పాఠశాల గదులకు కుర్చీ లు, బెంచీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిష్టారెడ్డిపేటలో ప్రభుత్వ భూమి స్వాధీనం

పటాన్‌చెరు: న్యాయస్థానం ఆదేశాల మేరకు అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేటలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమిని గురువారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఐ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో భూమికి సంబంధించిన కోర్టు పత్రాలను తీసుకుని సిబ్బంది గ్రామానికి వచ్చారు. కొంత కాలంగా వివాదాస్పదంగా మారిన సర్వే నెంబర్ 12లోని ఎకరా 33గుంటల భూమిని స్వాధీనం చేసుకున్నారు. కోర్టు ఆదేశాలతో భూమిని స్వాధీనం చేసుకుని బోర్డును ఏర్పాటు చేశామని ఆర్ఐ విశ్వేశ్వర్ తెలిపారు.



ప్రభుత్వ భూమి వద్ద బోర్డును ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఎస్పీఎం కార్మికుల వినూత్న నిరసన

జోగిపేట: తమ సమస్యలు పరిష్కరించాలంటూ జోగిపేటలోని ఎస్పీఎం (ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్) కార్మికులు ఎస్పీఎం కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం వారు వినూత్నంగా నోటికి గుడ్డలు కట్టుకుని కార్మికులంతా మౌనంగా కూర్చుని నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు క్రిష్టారెడ్డి మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్పీఎం కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, లక్ష్మణ్, హన్మంతు, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.



నోటికి గుడ్డలు కట్టుకుని నిరసన తెలుపుతున్న ఎస్పీఎం కార్మికులు

'స్థానికుడికే ఎమ్మెల్యే టికెట్ ఇస్తేనే బాగు'

వట్‌పల్లి: ఆందోల్ శాసన సభ నియోజకవర్గం నుంచి స్థానిక నాయకుడికే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నుకోవాలని, ఇక్కడి ప్రజల తలరాతలు మారుతాయని ఆత్మగౌరవ సభ అధ్యక్షుడు వీరభద్రం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా అందోల్ నియోజకవర్గాన్ని పరాయి పాలకులు పాలిస్తూ, ఇక్కడి ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే స్థానికులకు టిక్కెట్ ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా స్థానిక నాయకుడిని ఎన్నుకోవాలని, ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రేపటి నుంచే 8 మండలాల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.

ఈ గొర్రెలను సాకేదెలా..?

• శ్రీమంతులు, ప్రభుత్వ ఉద్యోగులకు గొర్రెల పథకం వర్తింపు

రామచంద్రాపురం: మండలంలోని వెలిమెల, ఈదులనాగులపల్లి గ్రామాల్లో ఈ ఏడాది అధికారులు 66 మంది గొల్ల, కురుమలకు గొర్రెల పథకానికి లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. రెండు వారాల క్రితం 20 గొర్రెలు, ఒక పొట్టేలు చొప్పున లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గొర్రెల పథకంలో గొర్రెలను పొందిన కొందరూ లబ్ధిదారులు గొర్రెలను ఎలా పెంచాలన్న సందిగ్ధంలో పడిపోయారు. పథకానికి ఎంపికైన కొందరూ రైతులు ఇది వరకే తమ వ్యవసాయ భూములను కోట్లాది రూపాయలకు విక్రయించుకున్నారు. గ్రామంలో అద్దాల మేడలు, ఖరీదైన కార్లను కొనుగోలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం కుల వృత్తులను కాపాడాలని, బీసీలు ఆర్థికంగా రాణించాలన్న సంకల్పంతో చేపట్టిన గొర్రెల పథకానికి సంపన్నులు కూడ దరఖాస్తు చేసుకున్నారు. అలాగే కొందరూ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, ప్రైవేటు పరిశ్రమల్లో ఉద్యోగం చేస్తూ వేలకు వేలు వేతనాలు తీసుకుంటున్న వ్యక్తులు కూడ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. లాటరీ విధానంలో పేదలతో పాటు ఆర్థికంగా ఉన్న వారికి పథకం ద్వారా లబ్ధి చేకూరింది. ప్రభుత్వం నుంచి 70 శాతం సబ్సిడీతో పొందిన గొర్రెలను ఏ విధంగా సాదాలన్న అంశం సంపన్నులను వేధిస్తుంది. కొందరూ కూలీలకు ఇచ్చి గొర్రెలను సాదుతుండగా, మరి కొంత మంది బాగుపడటూ ఇతరులకు ఉచితంగా ఇచ్చారు.

పరిశ్రమ ఎదుట కార్మికుల ఆందోళన

హత్నూర: నస్తీపూర్ గ్రామ శివారులో గల లోటస్ చాకెట్ పరిశ్రమ ఎదుట కార్మికులు గురువారం ఆందోళనకు దిగారు. తాము అనేక ఏళ్లగా కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్నా సరైన సౌకర్యాలు కల్పించడంలో పరిశ్రమ యాజమాన్యం నాన్చుడు ధోరణి అవలంబిస్తుందన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నామన్నారు. సుమారు రెండు గంటల పాటు కార్మికులు ఆందోళన చేయడంతో పరిశ్రమ ప్రతినిధులు అక్కడకు చేరుకొని కార్మికులకు పలు విధాలుగా నచ్చచెప్పారు. అంతే కాకుండా నెల రోజుల వ్యవధిలో ప్రతి కార్మికుడికీ కనీస వేతనాలతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడతున్నామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించి విధుల్లో చేరారు.

'నాయిబ్రాహ్మణ' కార్యవర్గం ఏర్పాటు

హత్నూర: హత్నూర నాయిబ్రాహ్మణ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు వెంకటయ్య తెలిపారు. ఉపాధ్యక్షుడిగా కె.సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా రమేశ్, సహాయ కార్యదర్శులుగా కిషన్, కృష్ణ, కోశాధికారిగా రుక్మయ్య, కార్యవర్గ సభ్యులుగా విఠల్, అంజనేయులు ఎన్నికయ్యారు.

"మత్స్య సహకార'ఎన్నికలు జరపాలి'

జిన్నారం: మండలంలో పదవీ కాలం పూర్తయిన ప్రాథమిక మత్స్య సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని సంస్థ జిల్లా డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం జిన్నారంలో ఆయన మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాల్లో సభ్యులను ఆన్‌లైన్ ద్వారా చేర్పించి ఇన్సూరెన్సు కల్పించేందుకు సహకరించాలన్నారు. ఇందుకోసం డీఎఫ్‌వో లేదా జిల్లా సంస్థ ద్వారా దరఖాస్తు ఫారాలను పొందవచ్చన్నారు.

వట్‌పల్లిలో గ్రామసభ

వట్‌పల్లి: వట్‌పల్లిలో స్థానిక సర్పంచ్ రుక్మిణిబాయి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి పాలు అభివృద్ధి పనులు, నిర్మాణాలను ఆమోదించారు. వట్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి ప్రహరీ, ప్రభుత్వ పాఠశాలలో తాగు నీటి సమస్యల పరిష్కారం కోసం, వట్‌పల్లిలో అర్ధాంతరంగా నిల్చిపోయిన కమ్యూనిటీ భవనం పూర్తి చేయాలి అని ఆమోదించినట్లు పంచాయతీ కార్యదర్శి రాజ్యాలింగం తెలిపారు.

"రెడ్డీస్' యాజమాన్యాన్ని శిక్షించాలి'

సంగారెడ్డి రూరల్: కార్మికుడి మృతికి కారణమైన రెడ్డీస్ పరిశ్రమ యాజమాన్యాన్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.రాజయ్య డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో డీసీఎల్ కోటేశ్వర్‌రావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.20లక్షలు, గాయపడిన కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మృతి చెందిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

'అరెస్టులను విరమించుకోవాలి'

రామచంద్రాపురం: విద్యార్థుల అక్రమ అరెస్టులను ప్రభుత్వం విరమించుకోవాలని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్(టీఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర నాయకులు డోకూరి సాయికిరణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంఘీభావంగా నిరసన కార్యక్రమాలకు హాజరవుతున్న టీడీపీ రాష్ట్ర నాయకుడు రేవంత్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యల పరిష్కారానికి ఆందోళన చేసే స్వేచ్ఛను ప్రభుత్వం హరిస్తుందని సాయికిరణ్ మండిపడ్డారు.

ఎలక్ట్రిక్ కాంటాల పంపిణీ

కంది: ఈ పాస్ అమలులో భాగంగా రేషన్ డీలర్లకు గురువారం ఎలక్ట్రిక్ కాంటాలను పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బయోమెట్రిక్ సిస్టమ్‌ను అమలు చేస్తూ జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్‌వో) జితేందర్‌రెడ్డి డీలర్లకు అందజేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా ప్రవేశ పెట్టిన ఈ పాస్ అమలు నిమిత్తం ఎలక్ట్రిక్ కాంటాకు బయోమెట్రిక్ సిస్టమ్‌ను అమర్చి పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత వారోత్సవాలు



స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

పటాన్‌చెరు: పట్టణంలోని అబ్దుల్‌కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వచ్ఛత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రిటైర్డ్ ఇంజనీర్ నారాయణమూర్తి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పరిశుభ్రత ఒక సామాజిక ఉద్యమంలా సాగాలన్నారు.

' విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు'

రామచంద్రాపురం: బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రామచంద్రాపురం ఎంపీపీ ఎన్.యాదగిరియాదవ్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్ అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో గురువారం జడ్పీటీసీ రాములుగౌడ్, ఎంపీడీవో సుధీర్‌కుమార్‌తో కలిసి విద్యార్థినులకు దుప్పట్లు, ప్లేట్లు, పెన్నులు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.

మంజీర పైపులకు లీకేజీలు

- శిథిలావస్థకు చేరిన 40ఏళ్ల నాటి పైప్‌లైన్
- పట్టించుకోని మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు



పాత కందిలో మంజీర పైప్‌లైన్ వద్ద నీరు లీకై ఏర్పడిన మడుగు

కంది: మంజీర తాగునీటి పైప్‌లైన్ నిత్యం లీకేజీలమయంగా మారింది. భాగ్యనగర్ వాసుల కోసం ఉపయోగించే ఈ పైప్‌లైన్ మధ్య రంధ్రాలు పడడం, జాయింట్ల వద్ద లీకేజీలు ఏర్పడడం వల్ల నీరు కాస్త వృధాగా పోతున్నది. మంజీర పైప్‌లైన్ పూర్తిగా పాతబడడంతో కాలం చెల్లిపోయి ఎక్కడ చూసిన లీకేజీలు కనిపిస్తూ ఉంటాయి. హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేందుకు సంగారెడ్డి రాజంపేట నుంచి కంది మీదుగా మంజీర నీటిని మెట్రో వాటర్ వర్క్స్ వారు పైప్‌లైన్ ద్వారా నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారు. 42 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ పైప్‌లైన్లు కాలం చెల్లి పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఈ పైప్‌లైన్ పగిలి ఫౌంటెన్‌లను తలపించేలా నీరు ఎగిసిపడిన సందర్భాలు కోకొల్లలు. తాజాగా పాత కందిగా పిలవబడే ప్రాంతంలో పైప్‌లైన్‌కు ఒకే చోట రంధ్రాలు ఏర్పడి నీరంతా వృధాగా పోతున్నది. మూడు రోజులుగా నీరు లీకేజీ అవుతున్నా మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయకపోగా కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం.

సర్కిల్ ఏర్పాటు కాకపోవడం గత పాలకుల నిర్లక్ష్యమే

- ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్



మల్కాపూర్ చౌరస్తాను పరిశీలిస్తున్న ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్

కొండాపూర్: 65వ నంబర్ జాతీయ రహదారి మల్కాపూర్ చౌరస్తాలో సర్కిల్ ఏర్పాటు కాకపోవడం గత పాలకులు చేసిన నిర్లక్ష్యమేనని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. గురువారం వారు మల్కాపూర్ చౌరస్తా సర్కిల్ లేకపోవడంతో ప్రజలు ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004లో ఈ సర్కిల్ ఏర్పాటుకై ఎన్‌హెచ్-9 వారు డిజైన్ తయారు చేయాల్సి ఉండగా వారికి సర్కిల్ ఏర్పాటు చేయాలని గత పలకులు చెప్పకపోవడంతో వారు సర్కిల్‌ను ఏర్పాటు చేయలేదన్నారు. ఇటీవలే తాము కేంద్రమంత్రి నితీష్ గడ్కారిని కలిసి మల్కాపూర్ చౌరస్తాలో సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అలాగే మల్లేపల్లిలో బీరు పరిశ్రమలు ఉండటంతో రహదారిపై భారీ వాహనాల రాకపోకలు జరుగుతాయని రహదారి నిర్మాణాన్ని బాగుండేలా చూడాలని ఎమ్మెల్యేకు సూచించారు. త్వరలో సర్కిల్ మంజూరు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నరహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, ఎంపీపీ విఠల్, శ్రీధర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, అమీరొద్దీన్, పెరమాళ్ల నర్సింలు, బొంగుల రవి, శంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగులపల్లి పాఠశాలలో మొక్కలకు రక్షాబంధన్



నాగులపల్లి పాఠశాలలో మొక్కలకు రక్షాబంధన్ నిర్వహిస్తున్న విద్యార్థులు

వట్‌పల్లి: నాగులపల్లిలోని యుపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మొక్కలకు రక్షా బంధన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మొక్కలకు రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. చెట్లపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించడానికే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, స్రవంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర పాఠశాలలో

మండల కేంద్రమైన వట్‌పల్లిలో అక్షర పాఠశాలలో గురువారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ.గణేష్ మాట్లాడుతూ మొక్కలు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'విస్తృతంగా పటాన్‌చెరులో పారిశుధ్య పనులు'

పటాన్‌చెరు: పట్టణంలోని పలు బస్తీల్లో గురువారం జీహెచ్ఎంసీ సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహించారు. కటికె బస్తీ, వెంకటేశ్వర కాలనీ, అంబేద్కర్ నగర్, బస్‌స్టాండ్ వెనక వైపు ఉన్న బస్తీలో పెద్ద ఎత్తున పారిశుధ్య పనులు చేపట్టారు. సంవత్సరాల తరబడి డ్రైనేజీలు పూడిక తీయకపోవడంతో చిన్నపాటి వర్షానికే పొంగిపొర్లుతున్నాయి. కార్పొరేటర్ శంకర్ యాదవ్ నేరుగా పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి బస్తీల్లో డ్రైనేజీ పూడిక తీత జరగడం లేదన్నారు. ఎవరూ అడగడం లేదన్న ధీమాతో అధికారులు పట్టించుకోకపోవడంతో పేదలు నివసించే బస్తీలు దుర్భరంగా మారాయన్నారు.



పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న శంకర్‌యాదవ్

తల్లి పాలే శ్రేయస్కరం

- ఎంపీపీ పబ్బతి లక్ష్మమ్మ



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

సదాశివపేట రూరల్: బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరం అని సదాశివపేట ఎంపీపీ పబ్బతి లక్ష్మమ్మ అన్నారు. తల్లి పాల వారోత్సవాలను సదాశివపేట ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గీత, డిప్యూటీ తహసీల్దార్ ఆశాజ్యోతి, సీడీపీవో రేణుక పటేల్, డీడబ్ల్యూవో మోతి, ఆర్‌వో లక్ష్మీ హాజరై మాట్లాడారు. తల్లి పాలే శ్రీరామ రక్ష అన్నారు. రెండు సంవత్సరాల వరకు ఖచ్చితంగా బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. తల్లులకు, గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యతను వారు వివరించారు. తెలంగాణలో పుట్టే ప్రతి బిడ్డ 3కిలోలకుపైగా పుట్టాలని, ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేయాలని తెలిపారు. ఈ వారం రోజుల పాటు తల్లి పాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

'చైనా వస్తువులను బహిష్కరిద్దాం'



సమ్మేళనంలో మాట్లాడుతున్న అప్పాల ప్రసాద్

సదాశివపేట: చైనా వస్తువులను బహిష్కరిద్దామని సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షుడు అప్పాల ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గౌడ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన విద్యార్థుల సమ్మేళనానికి ఆయన హాజరై ప్రసంగించారు. దేశ సరిహద్దుల్లో అక్రమ చొరబాటు చేస్తున్న చైనా దేశపు ఆర్థిక మూలాలను దెబ్బతీయలన్నారు. చౌకధరల పేరిట నాసిరకం వస్తువులను చైనా ప్రపంచ వ్యాప్తంగా అమ్మకాలను కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానం సాధించే రోజు త్వరలోనే వస్తుందన్నారు. నేటి విద్యార్థులు వృత్తి నైపుణ్యాలతోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సమ్మేళనంలో పద్మనాభ, గ్లోబల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'నేడు విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సు'

సంగారెడ్డి రూరల్: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 4వ తేదీ న ఉదయం 11గంటలకు పుల్కల్ సెక్షన్ కార్యాలయంలో జిల్లా విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో టీఎస్ఎస్‌పీడీసీఎల్‌జీఆర్ఎఫ్ చైర్మన్ యాదయ్య, సభ్యులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ సదస్సులో వినియోదారులు సరఫరాలో అంతరాయాలు, మీటరు సమస్యలు, కొత్త సర్వీసులు ఇచ్చే వాటిలో జాప్యం, యజమాన్యాల బదిలీ, సర్వీసులో మార్పు, సరఫరాలో పునరుద్ధరణసమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

కంది: ఇంద్రకరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అరబిందో ఫార్మా పరిశ్రమ వారు గురువారం పుస్తకాలు, బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసించానన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులు ఎలా ఉంటాయో తనకు తెలుసన్నారు.



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి 8
నారాయణఖేడ్
సంగారెడ్డి • శుక్రవారం 4 ఆగస్టు 2017
నారాయణఖేడ్ । మనూరు । కంగ్టి । కల్హేర్ । సిర్గాపూర్ । నాగల్‌గిద్ద

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్ సువర్ణ	ఫిదా
వెంకటేశ్వర	గౌతంనంద
పెద్దశంకరంపేట	
లక్ష్మి	బాహుబలి-2

'ఖేడ్'లో కొనసాగుతున్న డబ్బాల తొలగింపు



నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ ఎదుటి భాగంలో డబ్బాలను తొలగిస్తున్న ఆర్అండ్‌బీ సిబ్బంది

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుటి భాగంలో ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన డబ్బాల తొలగింపు కార్యక్రమం గురువారం కొనసాగింది. పోలీస్ స్టేషన్ ఎదుటినుంచి ప్రభుత్వ వైద్యశాల గేటు వరకు దాదాపు 33 డబ్బాలు కొనసాగిస్తుండడంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందున ఈ డబ్బాలను తొలగించాలని నోటీసులు జారీ చేశారు. గురువారం క్రేన్ సహాయంతో రెవెన్యు అధికారులు, ఆర్అండ్‌బీ సిబ్బంది పర్యవేక్షణలో డబ్బాలను తొలగించారు.

కాంగ్రెస్ హయాంలో రైతులకు అన్యాయం

కల్హేర్: కాంగ్రెస్ పాలనలోనే నల్లవాగు ప్రాజెక్టు చివరి భూముల రైతులకు అన్యాయం జరిగిందని నారాయణఖేడ్ ఆత్మ చైర్మన్ దిలీప్‌కుమార్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు కిష్టారెడ్డిలు ఆరోపించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. నల్లవాగు ప్రాజెక్టు రైతులకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిర్గాపూర్ మండల టీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్‌రావు, నాయకులు రాంసింగ్, వెంకటేశం గుప్త, సాయిలు, నర్సింహగౌడ్, హన్మంత్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నారాయణఖేడ్: మండల పరిధిలోని వెంకటాపూర్ కిషన్‌నాయక్ తండాలో గురువారం అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ తల్లిపాల ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు తాహెర్ అలీ, హెచ్ఎం జగదీశ్, ఉపాధ్యాయులు మశ్చేందర్ ఉన్నారు.

చౌక ధరల దుకాణాలకు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు



'ఖేడ్' చేరుకున్న ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు

నారాయణఖేడ్: చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సరియైన తూకంతో సరుకులను సరఫరా చేయడం కోసం ప్రభుత్వం అన్ని దుకాణాలకు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను సరఫరా చేస్తుంది. ఈ మేరకు నారాయణఖేడ్ తహసీల్దార్ కార్యాలయానికి గురువారం ప్రత్యేక వాహనంలో ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు ఖేడ్‌కు చేరుకున్నాయి. ఇప్పటికే బయోమెట్రిక్ విధానంతో సరుకులను సరఫరా చేయడం కోసం అధికారులు డీలర్లకు అవగాహన కల్పించి బయోమెట్రిక్ యంత్రాలను కూడా అందజేశారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను సరఫరా చేయడంతో వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'శ్మశానవాటిక గుండా రోడ్డు వద్దు'

నారాయణఖేడ్: తమ గ్రామంలోని శ్మశానవాటిక గుండా రోడ్డును నిర్మిస్తుండడంతో శ్మశానవాటికకు స్థలం లేకుండా పోతుందని లింగాపూర్ గ్రామస్థులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని దుర్గామాతా ఆలయం సమీపం నుంచి క్రిష్ణదాస్ మహారాజ్ ఆశ్రమం వరకు శ్మశాన వాటిక నుంచి రోడ్డును వేస్తుండడంతో శ్మశానవాటికకు స్థలం ఉండదన్నారు. అందువల్ల అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులను ఆపాలని కోరుతున్నారు.

ఖరీఫ్ సీజన్‌లో చివరి ఆయకట్టు వరకు
నీరందించేలా కృషి చేస్తాం

• ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



నల్లవాగు ప్రాజెక్టు నుంచి ఖరీఫ్ సీజన్ వరి సాగుకు నీటిని వదులుతున్న దృశ్యం

సిర్గాపూర్: ఖరీఫ్ సీజన్‌లో చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువలకు నీటిని వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ కుడి, ఎడమకాలువలు ధ్వంసమై వరిసాగుకు నీరు సక్రమంగా అందక రైతులు ఇబ్బందులకు గురయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టాల మేరకు ప్రభుత్వం రూ.18 కోట్లను మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం కుడి, ఎడమ కాలువలకు మరమ్మతులు చేయించి చివరీ ఆయకట్టు వరకు నీరందేలా చూస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో నల్లవాగు ప్రాజెక్టుకు గుర్తింపు లేకపోయిందని, వారి పాలనలోనే నల్లవాగు ప్రాజెక్టు చివరి భూముల రైతులకు అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం రైతుల కష్టాల మేరకు నల్లవాగు ప్రాజెక్టు మరమ్మత్తులను దృష్టిలో పెట్టుకొని నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు కుడి, ఎడమ కాలువ కింద 6,030 ఎకరాల సాగు చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. ఈ నీటి ద్వారా ఖరీఫ్ వరి పంట సాగులోకి వస్తుందన్నారు. మళ్లీ వర్షాలు సక్రమంగా కురిస్తే రబీలోనూ వరి సాగు జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రాజెక్టు నీటిని వదిలిన సందర్భంగా పూజలు చేసి తెప్పను వదిలారు. అనంతరం కడ్పల్ గ్రామంలోను నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ జలందర్, ఏఈలు సూర్యకాంత్, రవీందర్, తహసీల్దార్ చంద్రకళ, ఎంపీడీవో ఉమాదేవి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్, నాయకులు రవీందర్ రెడ్డి, రవీందర్‌నాయక్, వెంకట్‌రాంరెడ్డి, రాజ్‌కుమార్, నాగభూషణం, రాములు, దిగంబర్, మహేష్‌గౌడ్, మాధవరావుపాటిల్ ఉన్నారు.

మనూరులో

మనూరు: గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కమలాపూర్ చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను ప్రోత్సహించేందుకు గాను నూతన పథకాలను ప్రవేశ పెడుతుంది. అందులో భాగంగానే చేపల పెంపకం కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా కులవృత్తుల వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కమలాపూర్ చెరువుకట్టకు ఇరువైపులా మొక్కలు నాటారు. నాగల్‌గిద్ద మండలం మావినెల్లిలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నిరంజన్, ఎంపీపీ లక్ష్మిగణపతి, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, ఎంపీడీవో మల్లేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, పండరియాదవ్, సర్పంచ్ వంచాల బాయి, అమృత్, గోవింద్‌యాదవ్, మారుతియాదవ్, కమలాపూర్ మారుతి, మాజీ జడ్పీటీసీ రూప్‌సింగ్ ఉన్నారు.


కంగ్టిలో జాడలేని గ్రంథాలయం



కంగ్టిలో గ్రంథాలయం ఉన్నట్లు చెబుతున్న గది ఇదే

కంగ్టి: మండల కేంద్రమైన కంగ్టిలో శాఖ గ్రంథాలయం అడ్రస్ లేకుండా పోయింది. విజ్ఞాన బాండాగారాలుగా పేరొందిన గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెబుతున్నప్పటికీ మారుమూల ప్రాంతమైన కంగ్టిలో దీని జాడ కనిపించడం లేదు. దశాబ్దాల క్రితం కంగ్టిలో గ్రంథాలయం ఏర్పాటైనప్పటికీ సొంత భవనానికి నోచుకోక పోవడంతో అద్దె భవనాల్లోనే కొనసాగించారు. ఐదేళ్ల క్రితం వరకు పురాతన పంచాయతీ భవనంలో గ్రంథాలయం కొనసాగింది. కొత్త పంచాయతీ నిర్మాణం కోసం పాత భవనాన్ని కూల్చేయడంతో అక్కడి నుండి గ్రంథాలయాన్ని తొలగించారు. దీంతో అప్పటి నుంచి అసలు మండల కేంద్రంలో గ్రంథాలయం ఉందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంలో గతంలో పత్రికల్లో వార్తలు రావడంతో మండల పరిషత్‌కు సమీపంలో ఉన్న ఓ చిన్న గదిలోకి గ్రంథాలయాన్ని మార్చారు. కాని ఏనాడు తెరుచుకోవడం లేదు. రెగ్యులర్ లైబ్రేరియన్ లేక పోవడంతో దీంతో ఫలితం లేకుండా పోయింది. కాబట్టి పాఠశాల విద్యార్థులు దిన పత్రికలు, ఇతర పుస్తకాలైన చదవాలంటే హోటళ్లను ఆశ్రయిస్తున్నారు. గ్రంథాలయం అభివృద్ధికి సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపుతున్నందున కంగ్టిలో వృథాగా ఉన్న హౌసింగ్ ఏఈ నూతన భవనంలోకి గ్రంథాలయాన్ని మార్చి వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది.

గ్రంథాలయాన్ని పునరుద్ధరించాలి



మండల కేంద్రమైన కంగ్టిలో సంవత్సరాలుగా మూతపడి ఉన్న గ్రంథాలయాన్ని పునరుద్ధరింపచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి, గ్రంథాలయం లేక యువకులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

\- నగేశ్, కంగ్టి

ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు సిబ్బంది ఉద్యోగుల ధర్నా



నారాయణఖేడ్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరు సిబ్బంది సమ్మె చేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్: విద్యుత్ ఒప్పంద కార్మికుల మాదిరిగా తమను కూడా రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ వర్కర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నారాయణఖేడ్‌లో మరమ్మతు సిబ్బంది సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు రాజు, గోవిందులు మాట్లాడుతూ తాము 20 సంవత్సరాలుగా ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రంలో వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు.

అయినప్పటికీ ప్రభుత్వం ఇతర ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తున్నప్పటికీ తమ గురించి పట్టించుకోవడం లేదన్నారు. అందువల్ల వారిని కూడా రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మె చేస్తున్నామన్నారు. ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉద్యోగులు విఠల్, వెంకట్, ప్రవీణ్, దేవీసింగ్, రామకృష్ణ ఉన్నారు.

పాఠశాల ఆవరణలో కూలిన చెట్టు

నారాయణఖేడ్: పట్టణంలోని నెహ్రూనగర్ పాఠశాల ప్రహరీ ఆవరణలో గురువారం ఉదయం చెట్టు కూలడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. పాఠశాల విద్యార్థులు ఉదయం పాఠశాలకు వచ్చిన అనంతరం ప్రార్థన నిర్వహించాక విద్యార్థులంతా తరగతి గదుల్లోకి వెళ్లిన కొద్ది సేపటికే చెట్టు కూలింది. పాఠశాల ఆవరణలో చాలా సంవత్సరాలుగా ఉన్న భారీ చెట్టు కొన్ని రోజుల నుంచి వంగుతూ వస్తుందని గురువారం ఉదయం ఏకంగా ప్రహరీపై నుంచి రహదారి వైపు కూలి పోయింది. దీంతో ప్రహరీకొద్ది మేరకు దెబ్బతినగా ప్రహరీ అవతలి వైపు ఉన్న పాన్‌డబ్బా కూడా ధ్వంసమైంది. ఏదిఏమైనా విద్యార్థులు గదుల్లోకి వెళ్లిన అనంతరం చెట్టు కూలడంతో ప్రమాదం త్రుటిలో తప్పింది.



యోగా విశిష్టత గురించి విద్యార్థులకు వివరిస్తున్న అజయ్‌కుమార్‌గురూజీ

యోగాతో రోగాలు దూరం

జహీరాబాద్: యోగా చేయడం వల్ల రోగాలు దూరమవుతాయని రాందేవ్‌బాబా శిష్యుడు అజయ్‌కుమార్‌గురూజీ అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని మాణిక్‌ప్రభు ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యోగాను ఆయన చేయడంతో పాటు విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా కరో-రోగ భగావో అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రతి యోగాసనం ద్వారా రకరకాలైన రోగాలు తొలిగిపోతాయన్నారు. అంతేకాకుండా యోగా చేస్తే ఏకాగ్రతను పెంపొందించినట్లవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు భావుగి రాములు, నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'తల్లిపాలలో విలువైన పోషకాలు'



తల్లిపాల విశిష్టతపై ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

జహీరాబాద్: తల్లిపాలలో విలువైన పోషకాలు ఉంటాయని సీడీపీవో సుభద్ర అన్నారు. గురువారం పట్టణంలో తల్లిపాల విశిష్టతను వివరిస్తూ అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి గర్భిణిగా ఉన్నప్పటి నుంచి పాలు ఎలా పట్టాలి, బిడ్డకు పాలు ఎంత మోతాదులో అవసరం, బిడ్డ పుట్టగానే తల్లులు ముర్రుపాలను పట్టాలన్నారు. తల్లిపాలు పట్టడంతో పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. వారి ఎదుగుదలలో కూడా మంచి మార్పులు వస్తాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్లు నాగరాణి, క్రిష్ణవేణితో పాటు ఏడబ్ల్యుటీ సాహెదాబేగం పాల్గొన్నారు.

కవేలి పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో, సర్పంచ్

కోహీర్: మండల పరిధిలోని కవేలి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో తాగు నీటి సమస్యపై 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో గురువారం ప్రచురితమైన విద్యార్థుల నీటి కష్టాలు అనే శీర్షికకు స్పందించిన మండల అభివృద్ధి అధికారి భిక్షపతి, గ్రామ సర్పంచ్ స్పందించి పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు నీటి సౌకర్యం ఏ విధంగా ఉందో ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా తాగు నీటి సౌకర్యం కోసం మరిన్ని నల్లాలను బిగిస్తామని వారు తెలిపారు.

అందరూ మొక్కలు నాటాలి

న్యాల్‌కల్: ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టీఆర్ఎస్ నాయకులు పాండురంగారావుపాటిల్, తుక్కారెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిడ్గి గ్రామంలో ప్రతి ఇంటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల భవిష్యత్తు తరాలకు మంచి ప్రయోజనాలు అందిస్తాయన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కుమార్, సి.రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

జహీరాబాద్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టి ఆమోదింపజేయాలని కోరుతూ జహీరాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు రిలేనిరాహారదీక్షలు చేపడుతున్నారు. గురువారం వారు మాట్లాడుతూ వర్గీకరణ బిల్లును ఆమోదించే వరకు దీక్షలు యథావిధిగా కొనసాగిస్తామన్నారు.

నిరుపయోగంగా ఆరోగ్య ఉపకేంద్రం



నిరుపయోగంగా బిడకన్నె ఆరోగ్య ఉపకేంద్రం

- అవస్థల్లో గ్రామస్థులు
- పట్టించుకోని అధికారులు

ఝరాసంగం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని చెబుతుంది. గ్రామాల్లో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ఉపకేంద్రాలను ఉపయోగించుకోవడంలో పూర్తిగా విఫలమవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నేటికి కొన్ని గ్రామాల్లోని ప్రజలు వైద్యం చేయించుకోవాలంటే కొన్ని కిలోమీటర్లు ప్రయాణం చేసి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావల్సిన పరిస్థితి ఉన్నది. ఈ వ్యయాన్ని తగ్గించి ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తేవాలనే ఉద్యేశంతో ప్రభుత్వం ప్రజాధనాన్ని ఉపయోగించి ఉపకేంద్రాలను నిర్మించింది. ఉపకేంద్రాల నిర్మాణం పూర్తై కొన్ని సంవత్సరాలు గడిచినా కొన్ని రోజులే అందులో సేవలందించి వాటి నిర్వాహణను గాలికి వదలండంతో అది శిథిలావస్థకు చేరుకుంది. మండల పరిధిలోని బిడకన్నె గ్రామంలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రమే దీనికి నిదర్శనం. వివరాల్లోకి వెళితే 2007వ సంవత్సరంలో ఆర్ఎస్‌వీవై 5లక్షల నిధులతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యం అందుబాటులో ఉండాలని అప్పటి సహకార శాఖ మంత్రిగా, ఎమ్మెల్సీ ఎండీఫరీదుద్దీన్‌చే ఉపకేంద్ర నిర్మాణం ప్రారంభించారు. అప్పట్లో కొద్ది రోజులు వైద్యులు గ్రామ ప్రజలకు అందులోనే చికిత్సలు నిర్వహించారు. ఆరోగ్య ఉపకేంద్రం చుట్టూ చెత్తకుప్పలున్నాయనే సాకుతో చికిత్సలను నిర్వహించడం వైదులు నిలిపివేశారు. ప్రస్తుతం ఉపకేంద్రం చుట్టూ పరిశుభ్రంగా ఉన్నప్పటికీ వైద్యులు ప్రజలకు చికిత్సలను నిర్వహించడంలేదు. తమ గ్రామంలో నిర్మించిన ఉపకేంద్రం నిరుపయోగంగా ఉందని పలు మార్లు మండల అధికారులకు కూడ విన్నవించడం జరిగిందని గ్రామస్థులు వాపోయారు. లక్షల రూపాయల వ్యయంతో నిర్మించినా ఆరోగ్య ఉపకేంద్రం నిరుపయోగంగా ఉండడంతో శిథిలావస్థకు చేరుకుంటుందని గ్రామస్థులు తెలిపారు. రోగాలు వస్తే చికిత్సల కోసం జహీరాబాద్, ఝరాసంగం ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.

ఉపయోగంలోకి తీసుకురావాలి



తమ గ్రామంలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చి అందులో గ్రామ ప్రజలకు చికిత్సలు చేయాలి. లక్షల రూపాయల నిధులు వెచ్చించి నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం అధికారుల నిర్లక్ష్యం వల్లే నిరుపయోగంగా ఉంది. ప్రజలకు రోగాలు వస్తే చికిత్సల కోసం జహీరాబాద్, ఝరాసంగంలకు వెళ్లాల్సిన దుస్థితి ఉంది.న్నారు.

- చంద్రన్న, బిడకన్నె

గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

కోహీర్: మండల పరిధిలోని చింతల్‌ఘట్ పరిధిలో గల కొత్తూర్(డి) గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని గురువారం ఆ గ్రామానికి చెందిన పలువురు మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. టీఆర్ఎస్ జెండావిష్కరణ కార్యక్రమానికి వచ్చిన మంత్రికి గ్రామపెద్దలు తమ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని కోరడంతో అందుకు మంత్రి హరీశ్‌రావు గ్రామ పంచాయతీ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంగమేశ్వర్, ఎండీ షఫీయోద్దీన్, ప్రభుపటేల్, గౌసొద్దీన్, మహబూబ్‌అలీ, జర్నయ్య, శశికుమార్, ఎన్.అశోక్ ఉన్నారు.



కొత్తూర్(డి) గ్రామంలో టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి

కోహీర్: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, జామెట్రీబాక్స్, స్టడీ మెటిరీయల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ వారు ఉచితంగా నోట్‌బుక్స్‌ను అందజేయడం ఎంతో సంతోషమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భోజరాజ్, స్కూల్ కమిటీ ఛైర్మన్ రవికుమార్, గ్రామస్థులు సాయిలు, ఎంపీటీసీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గీతారెడ్డి ఎంపికతో సంబురాలు



మిఠాయిలు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఝరాసంగం: దక్షిణ జోన్ ప్రాంతీయ సమన్వయకర్తగా తెలంగాణకు చెందిన మాజీ మంత్రి ఎమ్మెల్యే జె.గీతారెడ్డి ఎంపికతో గురువారం మండల కేంద్రమైన ఝరాసంగంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హన్మంత్‌రావుపాటిల్ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించి ఉన్నతమైన హోదాను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షుడు బొగ్గుల సంగమేశ్వర్, మేధపల్లి సర్పంచ్ నరేశ్, నాయకులు బర్దిపూర్ రత్నం, నారాయణ, ఖలీల్ పాల్గొన్నారు.

మండల సమాఖ్య ఉద్యోగుల సమ్మె నోటీసు

ఝరాసంగం: మండల సమాఖ్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మండల సమాఖ్య సిబ్బంది సంక్షేమ సంఘం పిలుపు మేరకు మండల సమాఖ్య సిబ్బంది గురువారం మండల సమాఖ్య అధ్యక్షురాలు, సెర్ఫ్ ఏపీఎంకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సమాఖ్యలో గత 12 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఎంతో ఆశగా ఎదురు చూశామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 3 సంవత్సరాలు గడిచినా నేటికి వేతనాలు పెంచలేదన్నారు. 15 రోజుల్లో తమ న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుధాకర్‌రెడ్డి, వేణు, సంగయ్య పాల్గొన్నారు.

'వాయిదా పద్ధతిలో రుణాలు చెల్లించాలి'

ఝరాసంగం: మండలంలోని గ్రామైఖ్య సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను వాయిదా పద్ధతిలో చెల్లించాలని ఏపీఎం బాలక్రిష్ణ, ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఇందిరాక్రాంతి పథం కార్యాలయంలో దేవరంపల్లి గ్రామానికి చెందిన గ్రామైఖ్య సంఘం సభ్యులకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గతంలో తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తేనే తిరిగి రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామ సంఘాల అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తున్నామన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను చెల్లిస్తేనే ఇతర గ్రూపులకు కూడా రుణాలను ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీసీలు మల్లేశం, దస్తయ్య, నర్సమ్మ, కంప్యూటర్ ఆపరేటర్ వేణు, అకౌంటెంట్ సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఎంఎన్‌జేలో అధునాతన పరికరాలు

- ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- ప్రారంభమైన సేవలు

ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో అధునాతన పరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటి సేవలు ప్రారంభమయ్యాయి. కేన్సర్ వ్యాధి తీవ్రతను బట్టి ఇదివరలో రోజుల తరబడి.. వందసార్లు చికిత్స చేసుకునే వారు ఈ కొత్త మిషన్ల ద్వారా ఒకటి లేదా రెండుసార్లు చేయించుకుంటేచాలని వైద్యులు పేర్కొంటున్నారు.

- నాంపల్లి



డిజిటల్ మమోగ్రఫీ మిషన్..

జర్మనీలో తయారు చేసిన ఈ పరికరాన్ని ప్రభుత్వం రెండు కోట్లు ఖర్చుపెట్టి ఇక్కడికి తీసుకొచ్చింది. ఈ మెషిన్ మహిళలకు సంబంధించిన రొమ్ము కేన్సర్‌ను త్వరగా నిర్ధారిస్తుంది. రోజుకు సుమారు 50మంది వరకు రోగులు పరీక్ష చేసుకునే సామర్థ్యం కలిగి ఉం టుంది. రొమ్ముకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలు చేసుకోవచ్చు.



ట్రుబిన్ మిషన్..

అమెరికా సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దిన ఈ ఆధునాతన యంత్రం తొలిసారిగా రోగుల సౌకర్యార్థం తీసుకొచ్చారు. దీని ఖరీదు రూ.15కోట్లు. దీనికి నిరవధికంగా 24గంటలపాటు పనిచేసే సామర్థ్యం ఉంటుంది. రోగి శరీరంలో గడ్డలను పసిగట్టడం ఈ మిషన్ ప్రత్యేకత. రేడియోథెరపీ ద్వారా స్టిరియోక్టివ్ సర్జరీ చేయవచ్చు. ఇదివరలో వేరే మిషన్లలో 50రోజులుగా చికిత్సలు తీసుకునే వారు ఈ యంత్రం ద్వారా కేవలం రెండు, మూడుసార్లు తీసుకుంటే సరిపోతుంది.

లాండ్రీ మెక్‌నైజ్ మిషన్..

ఆస్పత్రి చరిత్రలో తొలిసారిగా లాండ్రీ మెక్‌నైజ్ మిషన్‌ను బిగించారు. ఇది ఆస్పత్రికి సంబంధించిన మంచాలపై పరుపులు, సిబ్బంది దుస్తులను నీళ్లలో ఉతకడం, బయటికి తీయడం, ఆరేయడం వంటి పనులు చేస్తుంది. ఒకేసారి సుమారు 70కిలోల బరువు గల దుస్తులను తక్కువ వ్యవధిలో పిండడం, అరేయడం ఈ యంత్రం ప్రత్యేకత. వీటికి అసవరమైన నీళ్లను అందించేందుకు పైన ప్రత్యేక నీళ్ల సంపును నిర్మించారు. అక్కడి నుంచి నీళ్లు లాండ్రీకి సరఫరా అవుతున్నాయి. రోగులకు సంబంధించిన దుస్తులు కూడా ఇక్కడే ఉతుకుతారు.

కాంపొనెంట్ సపరేటర్ మిషన్..

కాంపొనెంట్ సపరేటర్ మిషన్ బ్లడ్ కేన్సర్ రోగులకు త్వరితంగా చికిత్స అందిస్తోంది. వ్యాధిగ్రస్థులకు రక్త మార్పిడి చేసుకోవచ్చు. బ్లడ్ బ్యాంక్‌కు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది. రోజూ సుమారు 200 మందికి చికిత్స అందించవచ్చు. ఓ దాత విరాళం ద్వారా ఈ మిషన్‌ను తీసుకొచ్చారు.



రోగులకు మెరుగైన సేవలు

ఆస్పత్రిలో పేద రోగుల సౌకర్యార్థం కోట్ల రూపాయల వ్యయంతో సరికొత్త యంత్రాలు ఏర్పాటు చేశాం. వీటి ద్వారా రోగులకు త్వరితంగా, మెరుగైన వైద్యసేవలందిస్తాం. ఈ యంత్రాల స్థాపన ఆస్పత్రి చరిత్రలో కనీవినీ ఎరుగని విషయం. పెరుగుతున్న రోగులకు త్వరితంగా చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. అదనంగా విభాగాల ఏర్పాటు నేపథ్యంలో కావాల్సిన సిబ్బంది భర్తీ ప్రక్రియ త్వరలో జరుగుతుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది.

- డాక్టర్ జయలత, ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్

కార్పొరేట్ స్థాయిలో గాంధీ ఆస్పత్రి

- కొత్తగా 65 మంచాలు
- ప్రారంభానికి సిద్ధమవుతున్న సెంట్రలైజ్‌డ్ ఐసీయూ సెంటర్
- 11న ప్రారంభించనున్న గవర్నర్

గాంధీ ఆస్పత్రి అనగానే వైద్యం బాగుంటుందా? అక్కడికి వెళితే సకాలంలో వైద్యం అందుతుందా? అంటూ అందరికీ అనుమానాలే. ప్రస్తుతం అలా కాదని అనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో గాంధీ ఆస్పత్రిని కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తోంది. కొత్త వైద్య పరికరాలు తెచ్చేందుకు నిధులు కేటాయించింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సెంట్రలైజ్‌డ్ ఐసీయూ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దీన్ని ఈ నెల 11న తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ప్రారంభిం చనున్నారు.

- అడ్డగుట్ట



కొత్తగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంట్రల్‌లైజ్ వార్డు



రోగులకు సకాలంలో వైద్యం..

తెలంగాణలో అతిపెద్ద సర్కారు ఆస్పత్రిగా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి పేరు. 1100 మంచాలు కలిగిన ఆస్పత్రిలో రోగుల సంఖ్య 1800మందికి పెరగడంతో ప్రభుత్వం అదనంగా మంచాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. గాంధీకి వచ్చే రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించడాన్ని వైద్య ఆరోగ్య శాఖ సవాల్‌గా తీసుకుంది. గాంధీ ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పదుల సంఖ్యలో ఆకస్మిక తనిఖీలు చేసిన సంఘటనలు ఉన్నాయి. ముఖ్యంగా ఓ రోజు మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఉదయం 9గంటల నుంచి రాత్రి ఏడుగంటల వరకు ఆస్పత్రిలో జరుగుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు.

11న ఐసీయూ వార్డు ప్రారంభం..

గాంధీ ఆస్పత్రి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. హైదరాబాద్‌లో ఉన్న కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉండే విధంగా గాంధీ ఆస్ప త్రిలో అత్యవసర విభాగంపైన నాలుగో అంతస్థులో సరికొత్త వైద్య పరికరాలు, వార్డులు, సెంట్రలైజ్‌డ్ వార్డులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సెంట్రలైజ్‌డ్ వార్డులో 65 మంచాలు ఏర్పాటు చేశారు.

రోగికి సేవలు ఇలా..

ఐసీయూ వార్డులో చికిత్స పొంతుతున్న రోగికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. రోగి పడుకునే మంచం వద్ద రోగి కేషీటు పెట్టుకునేందుకు టేబుల్, ఐసీయూ మానిటర్(కంప్యూటర్) మందులు దాచుకునేందుకు చిన్న బీరువా, అటెండర్ కుర్చీ, ఆక్సిజన్, వాక్యూం జారో వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. త్వరలో మరో 45 సెంట్రలైజ్‌డ్ మంచాలు ప్రారంభం కానున్నాయి.

ఆస్పత్రిలో అభివృద్ధి జరుగుతోంది..

గాంధీ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. కొత్తగా 65 సెంట్రలైజ్‌డ్ మంచాలు ఈ నెల 11న గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. చాలా కేసులు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటారు. కానీ చివరి దశలో వైద్యం అందక చాలా మంది రోగులు గాంధీకి వస్తున్నారు. ఇక్కడ అరుదైన వైద్య పరికారలు, ప్రొఫెసర్లు ఉన్నారు. ప్రతి రోగి గాంధీలో చూపించు కుంటే సరైన వైద్యం అందుతుంది. రూ.2.8కోట్ల రూపాయల వ్యయంతో ఐసీయూ వార్డు సిద్ధమవు తోంది.


- శ్రవణ్ కుమార్, సూపరింటెండెంట్, గాంధీ ఆస్పత్రి



వర్షాల కోసం కప్పకావడి

చేగుంట: వర్షాలు కురవాలని కరీంనగర్ గ్రామంలో గురువారం కప్పకావడి కార్యక్రమాన్ని నిర్వహించారు. పొడవాటి కట్టెకు రెండు కప్పలను కట్టి పసుపు కుంకుమలు వేస్తూ ఇంటింటికీ తిరుగుతూ నీళ్లు పోయిస్తూ పాటలు పాడారు. చాలారోజుల నుంచి వర్షాలు కురవకపోవడంతో చిన్నారులు కప్పకావడి కార్యక్రమం నిర్వహించారు. కప్పకావడి వల్ల వర్షాలు కురుస్తాయనే పురాతన ఆచారం గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్నది.





వెరైటీ రాఖీలు

రక్షాబంధన్ పండుగను పురస్క రించుకుని అందమైన రాఖీలు అప్పుడే మార్కెట్‌లోకి వచ్చేశాయి. మండల కేంద్రమైన చేగుంటకు చెందిన మద్దెల ఉష బియ్యపు గింజలు, ఇలాచీలు, యాలకులు, ఫైలింగ్‌పేపర్, ఊలుతో రకరకాల డిజైన్లను రాఖీలు రూపొందించి. స్వతహాగా అల్లికలు, కుట్లు నేర్పించే ఉష తనదైన శైలిలో రకరకాల రాఖీలను సొంతంగా తయారు చేసి తనకు తెలిసన వాళ్లందరికీ ఉచితంగా పంపిణీ చేసింది. ఆమె క్రైస్తవ మత స్తురాలు అయినప్పటికీ రాఖీ పండు గపై మమకారంతో రాఖీలు తయారు చేసి ఉచితంగా స్నేహితులకు అందిస్తున్న ట్లు తెలిపింది.

- చేగుంట







చిరు ధాన్యాలతో.. ఆరోగ్యం

- ఫిట్‌నెస్ బెస్ట్ ఫుడ్..
- మధుమేహం మొదలు కేన్సర్ వరకూ నివారించడంలో సహాయపడతాయంటున్న పోషకాహార నిపుణులు



ఫుడ్ ట్రెండ్స్

కాలు కదపాల్సిన అవసరం లేకుండా అన్నీ మనకు చేరువవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు.. క్యాబ్ మొదలు ఫుడ్ వరకూ అన్నీ ముంగిటకొస్తున్నాయి. ఇక కార్పొరేట్ ఉద్యోగాలలో ఏసీ జీవితాలూ ఎలాగూ ఉన్నాయి. మన జీవన చిత్రం పూర్తిగా మారిపోయింది. దాంతో పాటూ ఆరోగ్యమూ పాడైపోతోంది.



మన పూర్వీకులకున్నంతటి ఆరోగ్యం మనకు లేదని నిట్టూరుస్తాం కానీ మనం ఏం తినాలనేది ఆలోచించం. టేస్టీగా ఉండాలి.. కంటికి నచ్చాలి.. అనే కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్తూ జంక్‌ఫుడ్‌ను తినేస్తున్నాం. వ్యక్తిగత శ్రద్ధ తగ్గడం.. సంప్రదాయ ఆహారపద్ధతులను వదిలి సమయం లేదంటూ ఫాస్ట్‌ఫుడ్స్‌కు అలవాటు పడడంతో ఫాస్ట్‌గానే అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. ఫిట్‌నెస్‌పై ప్రేమతో జిమ్‌ల చుట్టూ తిరిగినా.. సరైన ఫుడ్ తినకుండా ఎంత కష్టపడినా ఫలితం ఉండదని డైటీషియన్, న్యూట్రిషినిస్టులు చెబుతున్నారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గిపోవటంతో ఇటీవల డయాబెటిస్, కేన్సర్ రోగుల సంఖ్య పెరగడానికి మనం తినే తిండే కారణమవుతోందంటున్నారు. చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదంటూనే ఫిట్‌నెస్ అంటే శారీరక పుష్టి మాత్రమే కాదని మానసిక, శారీరకంగా కూడా ఆరోగ్యంగా ఉండటమే ఫిట్‌నెస్‌కు అసలైన నిర్వచనమనీ సెలవిస్తున్నారు.

ఆరోగ్యవంతమైన శరీరానికి చిరుధాన్యాలే మేలు

చాలామందికి పావురాలను చూడగానే జొన్నలు, సజ్జలు లాంటివి కొని చల్లడం అలవాటు. జొన్నలు, సజ్జలు పక్షులకు మాత్రమేనా? మనుషుల సంగతేంటి అంటే.. మారిన ఆహారపు అలవాట్లే గుర్తుకొస్తాయి. నిజానికి నేడు ప్రపంచంలో ఎక్కువగా ఉపయోగిస్తోంది ఈ చిరు ధాన్యాలనే. చిరుధాన్యాల్లో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండడమే కాదు.. మారిన జీవనశైలి వల్ల వచ్చే మధుమేహం, హైపర్‌లిపిడెమియా, అనీమియా, పౌష్టికాహార లేమి వంటి సమస్యలకూ పరిష్కారం చూపుతాయి. నిజానికి మనం రోజూ తినే రైస్, చపాతీ కన్నా ఈ చిరు ధాన్యాలతో చేసుకున్న ఆహారపదార్థాలు మేలు చేస్తాయంటున్నారు డైటీషియన్ అమృత. మధుమేహ రోగులు రైస్ తినడం తగ్గించాల్సిందేనంటున్నారు. కార్బోహైడ్రేట్లు త్వరగా శరీరానికి అందించడంలో బియ్యం కీలకపాత్ర పోషిస్తాయి. పైగా డైటరీ ఫైబర్ల శాతం దీన్లో చాలా తక్కువ. గోధుమల అన్నం లేదా చపాతీ లాంటివి కూడా కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించినా కాస్త తక్కువ పరిణామంలోనే అది ఉంటుంది. కానీ జొన్నల్లో డైటరీ ఫైబర్లు అత్యధిక స్థాయిలో ఉంటాయి. బియ్యం, గోధుమలతో పోలిస్తే జొన్నలు, కొర్రలు వంటివి తినడం వల్ల చక్కెర వ్యాధిగ్రస్థులకు లాభం.. ఎందుకూ అంటే.. జీర్ణవ్యవస్థను రెగ్యులేట్ చేస్తుంది. ఒక్కసారే కార్బోహైడ్రేట్లు విడుదల కాకుండా కొంచెం కొంచెంగా విడుదల చేయడం వల్ల త్వరగా ఆకలి అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అత్యధిక స్థాయిలో విటమిన్స్, మినరల్స్, మెగ్నీషియం, జింక్, ఐరన్ లాంటి పోషక పదార్థాలు కూడా వీటిల్లో ఎక్కువగా లభిస్తాయి. అందువల్లనే జొన్నలు, కొర్రలు లాంటి వాటిని ఇటీవల ఎక్కువగా డయాబెటిక్ పేషంట్లు తీసుకుంటున్నారు. నాలుగు చపాతీలు తినడం కన్నా రెండు జొన్నరొట్టెలు తింటే ఎంతో మేలు. ఎసిడిటీ సమస్యల నుంచి కూడా జొన్నలు కాస్త ఉశమనం కలిగిస్తాయని పరిశోధనల్లో తేలింది. అలాగే ఈ చిరుధాన్యాల్లో అధికంగా మెగ్నీషియం ఉండడం వల్ల రక్తపోటు నివారించి, హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్ కూడా నివారిస్తాయి. వీటిలో ఉండే పొటాషియం.. రక్తపోటు నివారించడంతో పాటుగా రక్తప్రసరణ వ్యవస్థను సైతం క్రమబద్ధీకరిస్తుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయిప్పుడు.

పేద వాడి భోజనమే బెస్ట్ !

ఒకప్పుడు పేదవాడి ఆహారంగా వినుతికెక్కిన జొన్న రొట్టె కాలక్రమంలో కనుమరుగైనా ఇప్పుడు మాత్రం మళ్లీ పూర్వ స్థాయిని అందుకోవడం విశేషం. ఇళ్లల్లో జొన్నరొట్టె చేసుకోవడం కుదరదనుకునే వారి కోసం ఇప్పుడు కర్రీ పాయింట్ల వద్ద వీటిని ప్రత్యేకంగా విక్రయిస్తున్నారు. కేవలం జొన్నలు మాత్రమేనా రాగులు, కొర్రలు, సజ్జలు, అరికెలు, సామా. ఉడలు.. ఇలా చిరు ధాన్యాలన్నీ కూడా ఇప్పుడు ఆరోగ్యప్రియుల ప్లేట్లలో చేరిపోతున్నాయి. ఇప్పుడు చాలామందికి ఆహారం పట్ల అవగాహన పెరిగింది. కానీ ముడి సజ్జలు, కొర్రలు తీసుకోవడం ఇబ్బందిగా భావిస్తుంటారు. ఇలాంటి వారికి ఆకట్టుకుంటూనే కావాల్సిన ఆరోగ్యం అందించేందుకు తాము ప్రయత్నిస్తున్నామంటున్నార స్టార్టప్ సంస్థ ఇన్నర్ బీయింగ్ వెల్‌నెస్ ఫౌండర్ జాదవ్. ప్రజలకు పోషకాహారం పట్ల ఆసక్తి కలిగించటానికి ఇప్పుడు ఈ జొన్నలనే పాస్తా, పాప్ కార్న్, రవ్వ, పిండి, బిస్కెట్లు, సేమియా రూపంలో అందిస్తున్నామంటున్నారు. ఈ చిరుధాన్యాలతో రూపొందించిన పలు ఉత్పత్తులను ఎన్నో సంస్థలు మార్కెట్‌లో విడుదల చేస్తున్నాయి. సంప్రదాయ ఆహారం.. పోషక విలువలు ఎక్కువ ఉన్నాయి అని చెబితే ఎవరూ అటు వైపు చూడటం లేదు. నోటికి రుచి ఉండాలి.. ఆకర్షణీయమైన ప్యాకింగ్, ప్రత్యేకత ప్రొడక్ట్ ఎంపికలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అది దృష్టిలో పెట్టుకునే యూత్, చిన్నారులను ఆకట్టుకోవడం కోసం పాస్తా, బిస్కెట్లు, వర్మిసెల్లీ, ఫ్లేక్స్.. ఇలా విభిన్నంగా చిరుధాన్యాలను అందిస్తున్నారు. ఉన్నత వర్గాల వారు కూడా ఈ ఫుడ్‌ను ఇప్పుడు ఇష్టంగా తింటున్నారని డైటీషియన్లు పేర్కొంటున్నారు. డైట్‌లో కార్బోహైడ్రేట్లు తీసుకోవడాన్ని పరిమితం చేసుకోవాలని, జొన్నలు, రాగులు, కొర్రలు లాంటి చిరుధాన్యాలతో శరీరానికి అవసరమైన పోషకాలన్నీ తీసుకోవడం సాధ్యమవుతుందనీ చెబుతున్నారు.

-ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ



ఆరోగ్యంగా ఉండాలంటే..

లైఫ్‌స్టైల్ మార్పుల వల్ల ఎన్నో వ్యాధులు వస్తున్నాయి. మన నగరంలో టైప్ -2 డయాబెటిస్ రోగులే ఎక్కువుండడానికి కారణం కూడా ఈ మార్పే. ఇటీవల చిన్న పిల్లలు కూడా ఈ వ్యాధి బారిన పడుతుండడం ఆందోళనకరం. చక్కెర వ్యాధి, కేన్సర్ బీపీ లాంటివి రాకుండా ఉండాలంటే మంచి ఆహారం, వ్యాయామం ఉత్తమం. సజ్జలు, కొర్రలు, రాగులు, జొన్నలు లాంటి మిల్లెట్స్‌ను భోజనంలో భాగం చేసుకోవాల్సి ఉంది. రైస్ బదులు కనీసం 30-60 గ్రాముల మిల్లెట్స్‌ను డైట్‌లోభాగం చేసుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చు. చిరుధాన్యాలు తినడం వల్ల ప్రొటీన్స్, మినరల్స్, డైటరీ ఫైబర్లు, క్యాల్షియం, ఐరన్.. లాంటి పోషకాలు శరీరానికి ఎక్కువ స్థాయిలో అందుతాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉండడం వల్ల కేన్సర్ లాంటి వాటినీ నివారించొచ్చు. భావి తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే సంప్రదాయ ఆహారం తినే అలవాటు కూడా మెరుగుపరచాలి.



-అమృత, డైటీషియన్

40% అధికంగా మనం ఎరువులను ఆహారం ద్వారా స్వీకరిస్తున్నాం

ఆరోగ్యవంతంగా ఉండడమంటే అన్ని రకాలుగా పుష్టిగా ఉండడం. జిమ్‌లలో కష్టపడినంత మాత్రాన ఆరోగ్యంగా ఉండలేము. దాంతో పాటు హెల్తీఫుడ్ కూడా తీసుకోవాలి. ప్రకృతిసిద్ధంగా లభించే ఆహారపదార్థాల మీద ఇప్పుడు అందరికీ మక్కువ పెరిగింది. నేషనల్ అకాడమీ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ (నార్మ్) దగ్గర ఇన్‌క్యుబేట్ అయిన మేం వినియోగదారులకు ఆరోగ్యంతో పాటుగా రైతులకు సైతం మెరుగైన ఆదాయం అందించేందుకు కృషి చేస్తున్నాం. సాధారణంగా చిరుధాన్యాల సాగులో ఎరువుల ఉపయోగం పెద్దగా ఉండదు.

అయినప్పటకీ ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేసిన చిరుధాన్యాలనే సేకరించి ఐఎంఆర్ దగ్గర ప్రాసెస్ చేసి మార్కెట్‌లో అందిస్తున్నాం. ఈ ఫుడ్స్‌కు ఆదరణ బాగుంది.



- జాదవ్, డైరెక్టర్, ఇన్నర్ బీయింగ్ వెల్‌నెస్ ప్రైవేట్ లిమిటెడ్

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above
22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these
24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these
27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these
28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS					
		9) d	14) b	19) a	24) a
1) a	5) e	10) d	15) e	20) a	25) b
2) e	6) a	11) b	16) a	21) e	26) b
3) e	7) a	12) e	17) a	22) a	27) b
4) d	8) a	13) b	18) b	23) b	28) a

Jobs ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

		15) సి	24) బి	33) డి	42) సి
1) సి	8) బి	16) ఎ	25) డి	34) డి	43) డి
2) బి	9) ఎ	17) బి	26) డి	35) డి	44) ఎ
3) డి	10) బి	18) సి	27) సి	36) బి	45) బి
4) సి	11) సి	19) డి	28) సి	37) సి	46) ఎ
5) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
6) బి	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
7) బి	14) ఎ	22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4

అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1

అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101

అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి

ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా

అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న

పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22

ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు

ఖాళీలు: 6

విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000

అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45

విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్

ఖాళీలు: 18

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20

ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1

అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి

స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది

అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9

దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068

వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్

కోర్సు వ్యవధి: 24 వారాలు

అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ

కోర్సు ప్రారంభం: ఆగస్టు 21

వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)


అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ded.nis.ac.in

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి





హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

గోల్ఫ్ సాధించాడు

పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.

శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

- **2013** వరల్డ్ మాస్టర్స్ ఆఫ్ జూనియర్ గోల్ఫ్
- **2015** జూనియర్ వరల్డ్ గోల్ఫ్ చాంపియన్‌షిప్
- **2016** యూరోపియన్ జూనియర్ చాంపియన్‌షిప్
- **2017** వెస్ట్‌బెంగాల్ జూనియర్ బాయ్స్ గోల్ఫ్ చాంపియన్‌షిప్

క్రియేటివ్ డైరక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

- PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
- PVR INORBIT MALL 10.10,1.35,4.10,7.35,10.45
- PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
- PVR CENTRAL MALL 10.10,12.45,4.20,7.15,10.50
- PVR FORUM MALL 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
- INOX GVK 10.10,1.20,4.20,7.20,10.30
- INOX M.P. Mall KACHIGUDA 10.00,3.50,6.50,10.00
- BIG Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
- BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
- Cinépolis KUKATPALLY 10.00,4.20,7.20,10.40
- Cinépolis CCPL - MALKAJGIRI 10.00,4.20,7.40,10.40
- Cinépolis ATTAPUR 10.10,4.10,7.30,10.45
- TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
- Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
- MIRAJ CINEMAS 10.00,4.20,7.30,10.20
- T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN CINE SQUARE UPPAL - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
- ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
- ASIAN GPR MULTIPLEX KUKATPALLY - 10.30,4.30,7.40,10.40
- ASIAN CINEMAS ATTAPUR - 10.30,1.30,4.20,7.10,10.35
- ASIAN RADHIKA MULTIPLEX KAPRA - 10.30,4.25,7.20,10.30
- ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
- Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00
- BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
- ASIAN CINEMAS - 10.30,4.25,6.55,10.30
- GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
- SVC CINEMAS ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- S2 CINEMAS ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

- శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
- రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
- శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
- సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00
- నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
- కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

- స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
- శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
- శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
- జ్యోతి 70 ఎ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
- రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
- వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
- వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
- రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
- జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
- కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
- మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

- వెంకటరామా - వరంగల్
- సుందర్ మ్యాక్స్- ఖమ్మం
- తిరుమల - కరీంనగర్
- శ్రీనివాస - మహబూబ్‌నగర్
- పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
- నటరాజ్ - ఆదిలాబాద్
- సాగర్ ఎ/సి - మెదక్
- విజయ - హన్మకొండ
- లక్ష్మి ఎ/సి - మర్రిపెడ

- వెంకటేశ్వర - తొర్రూర్
- నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
- సూర్యా కళామందిర్ - నెక్కొండ
- విజయభాస్కర్ - భద్రాచలం
- సాయిబాలాజీ - సత్తుపల్లి
- విశ్వరూప - కొత్తగూడెం
- వేణుగోపాల్ - పాల్వంచ
- సీతారామా - ఇల్లందు
- వాసవి ఎ/సి - వైరా

- శివం 70 ఎ/సి - సారపాక
- శ్రీనివాస - గోదావరిఖని
- శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
- లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా
- శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
- వెంకటేశ్వర - హుస్నాబాద్
- వెంకటేశ్వర - కమాన్‌పూర్
- ప్రియా ఎ/సి - కామారెడ్డి
- లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

- కృష్ణా ఎ/సి - నందిపేట్
- వెంకటేశ్వర - పిట్లం
- వెంకటేశ్వర - దర్పల్లి
- సాయిబాబా - షాద్‌నగర్
- రాఘవేంద్ర - జడ్చర్ల
- పార్థసారథి - కల్వకుర్తి
- శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
- మహేశ్వరి- నారాయణపేట్
- రాఘవేంద్ర - దేవరకద్ర

- పార్థసారథి - కల్వకుర్తి
- శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
- మహేశ్వరి - నారాయణపేట్
- వెంకటరమణ - మక్తాల్
- వెంకటేశ్వర - వనపర్తి
- నవరంగ్ - గద్వాల్
- లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
- రాఘవ - మిర్యాలగూడ
- నవ్య ఎ/సి - సూర్యాపేట

- ఓంకార్ - భువనగిరి
- సాయికృష్ణ - కోదాడ
- అంజిరెడ్డి - చౌటుప్పల్
- లక్ష్మి - యాదగిరిగుట్ట
- లక్ష్మి 70 ఎ/సి - మాల్
- తారా సినీమాస్ - మోత్కూర్
- వెంకటేశ్వర - వలిగొండ
- మయూరి - మంచిర్యాల
- తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

- సితారా - సంగారెడ్డి
- వెంకటేశ్వర - సిద్దిపేట
- వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
- చంద్రా ఎ/సి - తాండూర్
- సందీప్ - గంగావతి
- శ్రీదేవి - నిజామాబాద్
- తిరుమల ఎ/సి - నిర్మల్
- వెంకటరమణ - నేరేడుచర్ల
- లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
- బృందావన్ - ఆర్మూర్


- శ్రీనివాస - భీంగల్
- ఆనంద్ - భూపాల్‌పల్లి
- లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
- లక్ష్మి - శంకరంపేట్
- నటరాజ్ - హుజురాబాద్
- సాయికృష్ణ - పరిగి
- సంతోష్ - రామయంపేట్
- శివరామకృష్ణ - వేములవాడ
- వెంకటేశ్వర - తిరుమలగిరి
- రఘు 70 ఎ/సి - చర్ల

- అన్నపూర్ణ - ముల్కనూర్
- మహేశ్వరి- రాయకల్
- నటరాజ్ ఎ/సి - పరకాల
- శాంభవి - ఖాజీపేట్
- సత్యనారాయణ - మద్దూరు
- రామకృష్ణ - నాగర్‌కర్నూల్
- లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
- లక్ష్మి - ఏటూరినాగారం
- రాంరాజ్ - నర్సంపేట్
- అన్నపూర్ణ - చేల్పూర్

- సాయిరాం - పోచంపల్లి
- రాఘవేంద్రా - మక్తాల్
- మోహన్ - కెసముద్రం
- సినీమ్యాక్స్ - జహీరాబాద్
- వెంకట్రామ - మహబూబాబాద్
- హరిహర - జమ్మికుంట
- భారతీయ - వర్ధన్నపేట
- ముకుంద్ ఎ/సి - మేడ్చల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45

PVR INORBIT MALL ఇన్‌ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40

PVR RK COMPLEX బంజారాహిల్స్ -1.00,4.05,7.35

PVR CENTRAL MALL సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40

PVR FROUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40

Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45

Cinépolis CCPL - MALKAJGIRI సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00

Cinépolis ATTAPUR సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45

TIVOLI SECUNDERABAD 1.50,7.45,10.30

Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

MIRAJ CINEMAS మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50

ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25

T ఎ/సి - 2.00,6.00,9.00

INOX GVK జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40

INOX M.P. Mall 1.20,4.20,7.20,10.20

ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30

ASIAN CINEMAS ATTAPUR ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20

ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

BVK MULTIPLEX L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15

ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15

ASIAN CINEMAS 11.00,1.25,7.40,10.00

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20

ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC దేవి 70 ఎ/సి - జనగాం

SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మీ శ్రీనివాస - ఎన్కుర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

గ్రామీణ ప్రాంతాల్లోనూ వైఫై సేవలు

- 7 నుంచి 10 వరకు ఉచిత సిమ్ మేళా
- బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలకు అంతరాయం
- సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ అనంతరామ్

సంగారెడ్డి టౌన్: సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో బీఎస్ఎన్ఎల్ సేవలు ప్రజలను సాంకేతికతకు మరింత దగ్గరగా చేరుస్తున్నాయని ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైఫై సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బీఎస్ఎన్ఎల్ తెలంగాణ ప్రాంతీయ చీఫ్ జనరల్ మేనేజర్ అనంతరామ్ తెలిపారు. సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాట్ ప్రాజెక్టు ద్వారా మొదటి విడతలో జోగిపేట, రుద్రారం, గజ్వేల్, నర్సాపూర్ ఎక్స్ఛేంజీల పరిధిలో వైఫై సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించా



సమావేశంలో మాట్లాడుతున్న అనంతరామ్

మని, త్వరలో ఆచరణలోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణలో 50 ఎక్స్ఛేంజీల పరిధిలో ఈ సేవలను విస్తరించనున్నామని తెలిపారు. 7 నుంచి 10వ తేదీ వరకు బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని బీఎస్ఎన్ఎల్ వినియోగదారులందరూ తమ సెల్ నెంబర్‌కు ఆధార్‌కార్డు నెంబర్‌తో అనుసంధానం చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా వినియోగదారులందరూ ఆధార్ అనుసంధానం చేయించుకోవాలన్నారు.

బ్రాడ్ బ్యాండ్ సేవలకు అంతరాయం

బీఎస్ఎన్ఎల్ బ్రాడ్ బ్యాండ్ వినియోగిస్తున్న సిర్మా, సూపర్‌నెట్, వీఎంసీ, మోడెం, బాట్‌నెట్ అనే మాల్వేర్ ద్వారా పని చేయకుండా అంతరాయం కలిగిస్తున్నాయని బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ అనంతరామ్ తెలిపారు. ఈ సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో బీఎస్ఎన్ఎల్ కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశామన్నారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల వినియోగదారులు 08455-278600నుగానీ, 08455-271333నుగానీ సంప్రదించాలని సూచించారు.

బీఎస్ఎన్ఎల్ కొత్త ప్లాన్లు

బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తరించేందుకు మరిన్ని కొత్త ప్లాన్లను ప్రవేశ పెడుతున్నట్టు అనంతరామ్ తెలిపారు. అమూల్య, ప్రతిభ, సిక్సర్ పేరిట కొత్త ప్లాన్లను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. అమూల్య కింద రూ. 61 చెల్లిస్తే 180 రోజుల కాలపరిమితి, ప్రతిభ కింద రూ. 49కు 180 రోజుల కాలపరిమితి, సిక్సర్ కింద రూ.666లకు 180 రోజుల కాలపరిమితి ఉంటుందన్నారు. వీటితో పాటు డేటా, వాయిస్ ఎస్టీవీలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. జిల్లాలోని వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో జనరల్ మేనేజర్ సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ మేనేజర్లు రత్నం, సిద్ధార్థకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో జనశక్తి మాజీ నేత వైడీ?

- యాదన్నతో పాటు యాదగిరి కూడా
- తాళ్లపల్లి గ్రామంనుంచి అరెస్టు?
- వారినుంచి ఆయుధం స్వాధీనం..?
- మఫ్టీలో వచ్చిన పోలీసులు
- కోర్టులో హాజరుపరచాలని విమలక్క డిమాండ్
- దుబ్బాక ఎమ్మెల్యేకు ఫోన్

దుబ్బాక: జనశక్తి మాజీనేత, రైతు కూలీ పోరాట సమితి రాష్ట్రనాయకుడు మూర్తి శ్రీనివాస్‌రెడ్డి అలియస్ యాదన్న అలియస్ వైడీతోపాటు అరుణోద సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర కోషాధికారి గోప యాదగిరితోపాటు మరోకరిని గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తాళ్లపల్లి గ్రామంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. బుధవారం రాత్రి యాదన్న తాళ్లపల్లి గ్రామానికిచెందిన అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర కోశోధికారి గోప యాదగిరి ఇంట్లో తలదాచుకున్నట్టు తెలిసింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు గురువారం మధ్యాహ్నం ఏపీ 29డీఎస్ 5869 వాహనంలో మొహానికి మాస్కులు వేసుకుని వచ్చి యాదగిరిని తన వ్యవసాయ పోలం వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఆయనతోపాటు వచ్చిన మఫ్టీపోలీసులు ఒక్కసారిగా యాదగిరి ఇంటిలో చొరబడినట్టు తెలిసింది.


గోప యాదగిరి(ఫైల్)

అప్పటికే యాదన్నతో మాట్లాడేందుకు వచ్చిన ఆయన బంధువును కూడా పోలీసులు ఆదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. గతంలో జనశక్తిలో పని చేసిన యాదన్న పలుసార్లు పోలీసులు అరెస్టు కూడా చేశారు. ఆయన నిజామాబాద్, కరీంనగర్, మెదక్ అప్పటి ఉమ్మడి జిల్లాల కార్యదర్శిగా పని చేశారు. 2015 నుంచి ఆయన అజ్ఞాతం వీడి రైతుకూలీపోరాట సమితిలో పని చేస్తున్నట్టు టఫ్ జాతీయ చైర్మన్ విమలక్క తెలిపారు. ఐతే ఆయన జనశక్తిలో కీలకంగా పని చేస్తున్నారని, ఆయన వద్ద ఆయుధం కూడా స్వాదీనపరుచున్నట్టు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. అక్రమఅరెస్టుకు కారణాలు చూపే క్రమంలో పోలీసులు ఆయుదం ఉన్నట్టుగా ప్రచారం చేస్తున్నారని విమలక్క ఖండించారు. ప్రజాస్వామ్య పంథాలో పని చేస్తున్న ఆయనను అరెస్టు చేయడం దారుణమని, అరెస్టు చేసిన వారిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయంలో దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డితో కూడా మాట్లాడినట్టు ఆమె వివరించారు. కాగా దుబ్బాక సర్కిల్ భూంపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మఫ్టీపోలీసుల దాడులు స్థానిక పోలీసులకు తెలియకపోవడం గమనార్హం. స్పెషల్ పోలీసులు ముందస్తు సమాచారంతో తాళ్లపల్లి గ్రామంలోని ముగ్గురిని అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. వీరిలో అరుణోదయ సాంస్కృతిక సంస్థ రాష్ట్ర కోషాధికారి యాదగిరి జనశక్తి మాజీ నేత దివంగత సంజీవ్ మేనల్లుడు. ఆయన అరుణోదయ సంస్థలో పని చేస్తున్నారు. వీరి అరెస్టును అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్, మహేందర్, సంతోష్, రమ, స్వామి తదితరులు ఖండించారు. వెంటనే కోర్టులో హాజరుపరచాలని వారు డిమాండ్ చేశారు.

'విపక్షాలపై చులకనభావమా'?

హైదరాబాద్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): విపక్షాలపై సీఎం కేసీఆర్‌కు అంత చులకన భావం సరికాదని టీడీపీ-టీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం నాటి ప్రెస్‌మీట్‌లో కమ్యూనిస్టులను నా కొడుకులని కేసీఆర్ నాలుగైదు సార్లు అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలు లేకుండా తెలంగాణ సమాజాన్ని ఊహించుకోగలమా? ఇతరులు ముఖ్యమంత్రిని కొడుకు అంటే భరిస్తారా? అని ప్రశ్నించారు. హిమాంశు మోటార్స్ కంపెనీలో లక్ష షేర్లు ఉన్నట్లు 2014 ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో కేటీఆర్ పేర్కొన్నారని, ఆ కంపెనీ అడ్రసు సీఎం కేసీఆర్‌దే అన్నారు. అంటే కేసీఆర్ కూడా ఆ కంపెనీలో భాగస్వామి అవుతారన్నారు. మియాపూర్ భూ కుంభకోణంలో గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌తో టీఆర్ఎస్ నాయకులు కేకే, డీఎస్ అంటకాగినట్లు ఆధారాలు బయటపడ్డాయన్నారు. కేసీఆర్ పాలన నిజాంను మరిపించే విధంగా ఉందని నర్సింహులు మండిపడ్డారు.

కౌడిపల్లి గురుకులం విద్యార్థులు మెదక్‌కు తరలింపు

నర్సాపూర్‌రూరల్: సరైన సౌకర్యాలు లేవన్న ఉద్దేశంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మెదక్‌కు నర్సాపూర్‌లో కొనసాగుతున్న కౌడిపల్లి గిరిజన గురుకుల విద్యార్థులను గురువారం తరలించారు. రెండు సంవత్సరాల క్రితం కౌడిపల్లి మండల కేంద్రానికి గిరిజన గురుకులం మంజూరైంది. అయితే అక్కడ సరైన భవనం లేదన్న ఉద్దేశంతో నూతన భవనం నిర్మించే వరకు అంటూ నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో తాత్కాలికంగా కొనసాగిస్తున్నారు. కౌడిపల్లి పాఠశాలలో 5, 6, 7 తరగతుల విద్యార్థులు మొత్తం 190 మంది ఉన్నారు. వీరికి నర్సాపూర్ గురుకులంలో కేటాయించిన గదులు సరిపోకపోవడంతో ఇరుకు గదులలో చదువుతో పాటు వసతి కూడా ఒకే గదిలో ఉంటూ చదవాల్సి వస్తోంది. ఈ విషయమై గత నెల ఆంధ్రజ్యోతిలో కూడా కథనం ప్రముఖంగా వచ్చింది. అప్పట్లో వెంటనే నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు కూడా స్పందించి కౌడిపల్లిలో ఏడు ఎకరాల స్థలాన్ని కూడా గురుకుల పాఠశాలకు కేటాయించారు. అయితే ఆ భవనం అయ్యేంత వరకు చాలా రోజులు పట్టే అవకాశముండటంతో అప్పటి వరకు


విద్యార్థులను డీసీఎం ఎక్కిస్తున్న దృశ్యం

ఇబ్బందుల మధ్య విద్యార్థులు చదువుకోవడం భావ్యం కాదన్న ఉద్దేశంతో కలెక్టర్ భారతిహోళికేరి ప్రత్యేక దృష్టి సారించి నర్సాపూర్‌లో కొనసాగుతున్న కౌడిపల్లి గిరిజన గురుకుల విద్యార్థులను గురువారం వారి సామగ్రితో సహా విద్యార్థులందరినీ డీసీఎం వ్యాన్లలో తరలించారు. పత్రికల్లో కథనాలు రావడంతో ఉన్నతాధికారులు స్పందించి గిరిజన పాఠశాలను తరలించారు. ఇప్పటికైనా ఇక్కడి ప్రజాప్రతినిధులు చొరవ చూపి భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసి తిరిగి పాఠశాలను ఇక్కడకు తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.



ఫ్లెక్సీపై కలెక్టర్ అని ముద్రించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫొటో

చింతా ప్రభాకర్ కలెక్టరట..!

• చర్చనీయాంశమైన ఎక్సైజ్ అధికారుల స్వాగత బ్యానర్

చింతా ప్రభాకర్ ఎమ్మెల్యేనా ? జిల్లా కలెక్టరా ? అని సంగారెడ్డిలో ఎవరిని అడిగినా ఎమ్మెల్యే అని టక్కున చెప్పేస్తారు. అదే ఎక్సైజ్ అధికారులను ప్రశ్నిస్తే మాత్రం జిల్లా కలెక్టర్ అని చెబుతారు. అదేమిటని ఆశ్చర్యపోకండి.. సంగారెడ్డిలోని జిల్లా శిక్షణ, అభివృద్ధి కేంద్రం ఆవరణలో గురువారం ఎక్సైజ్, మద్య నిషేధ శాఖ గుడుంబా నిర్మూలన-పునరావాస పథకంలో భాగంగా ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పాల్గొని, గుడుంబా తయారీని మానేసిన వారికి ఆర్థిక సాయం అందజేశారు. అయితే ఈ కార్యక్రమ వేదికపై ఏర్పాటు చేసిన స్వాగత బ్యానర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలతో పాటు జిల్లా ప్రజాప్రతినిధుల ఫొటోలను ముద్రించారు. ఈ బ్యానర్‌పై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫొటో కింద మాణిక్యరాజ్ కన్నన్, జిల్లా కలెక్టర్/చైర్మన్ అని ఉంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి


కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న నందిని సిధారెడ్డి

ఉద్యమాలకు సిద్దిపేట కేంద్ర బిందువు

• సాహితీ అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి

సిద్ది పేట రూరల్ : అనేక ఉద్యమాలకు సిద్దిపేట కేంద్ర బిందువుగా మారిందని సాహితీ అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట ఎన్‌జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. కవులకు కణాచి అయిన సిద్దిపేటలో రాష్ట్రస్థాయి సమ్మేళనం ప్రారంభించటం ఆనందదాయకమన్నారు. అనేక ఉద్యమాలు ఇక్కడి నుంచి ప్రారంభించుకోవటం ఆనవాయితీగా మారిందని చెప్పారు. బంగారు తెలంగాణ రూపకల్పనలో కవులు తమ సృజనాత్మకమైన మేధాశక్తితో రచనలు చేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. జిల్లాలో రెండు వేల మంది కవులతో కవిసమ్మేళనం నిర్వహించడం ప్రపంచంలోనే ప్రప్రథమం అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం కన్వీనర్ రాజేశం, మోహన్‌రెడ్డి, వివిధ జిల్లాల జాగృతి అధ్యక్షులు ఎజాద్ అహ్మద్, కొండూరి పవన్, సురేశ్,చందు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న లఘు చిత్రం యూనిట్ సభ్యులు

సిద్దిపేటవాసులకు 'షార్ట్‌ఫిల్మ్' సెకండ్ ప్రైజ్

సిద్ది పేట మున్సిపాలిటీ : సిద్దిపేటకు చెందిన గణేష్‌బాబు నిర్మించిన 'ఫస్ట్‌లవ్' షార్ట్‌ఫిల్మ్‌కి ఇటీవల విశాఖలో నిర్వహించిన షార్ట్‌ఫిల్మ్ కాంటెస్ట్‌లో ద్వితీయ బహుమతి లభించినట్లు దర్శకుడు రామకృష్ణ అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కావ్య, కేతన్, మానసలు నటించిన ఫస్ట్‌లవ్‌కు బహుమానం రావటం సంతోషకరమన్నారు. మరెన్నో లఘుచిత్రాలు నిర్మించడానికి స్ఫూర్తినిస్తుందన్నారు. చిత్రం యూనిట్ మొత్తం సిద్దిపేటకు చెందినవారు కావడం విశేషమన్నారు. సమావేశంలోయూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను ప్రోత్సహిస్తాం

• లిటరరీ ఫెస్ట్‌లో గీతం యూనివర్సిటీ ప్రొ వీసీ శివప్రసాద్


జ్యోతిప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్లు

పటాన్‌చెరు రూరల్ : విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి, వారిలో ఆలోచనలను రేకెత్తించి నవకల్పనలు చేసేలా తాము ప్రోత్సహిస్తున్నట్టు గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ క్యాంపస్ ప్రొ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్ చెప్పారు. లవుజ్-ఓ-ఫీలియా పేరిట నిర్వహిస్తున్న ఒకరోజు సాహిత్యోత్సవాన్ని (లిటరరీ ఫెస్ట్) బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కేవీఎన్‌ఓడబ్ల్యూ - నో పేరిట రూపొందించిన గీతం ఆన్‌లైన్ న్యూస్ లెటర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. విద్యార్థులు మంచి కార్యక్రమాలలో నిమగ్నమై తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఉత్తమ ఆలోచనలు, మంచి ప్రతిపాదనలతో ముందుకొచ్చే వారిని ప్రోత్సహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సాహిత్యం, కళలు, సృజనాత్మకతల మేలు కలయికతో ఉత్సవాలు నిర్వహించడం ముదావహమని, ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ సాంస్కృతికోత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. గీతం హైదరాబాద్ బిజినెస్ స్కూల్ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, ఒకేరకమైన ఆలోచనా విధానం ఉన్న వారిని ఇటువంటి ఉత్సవాలు ఒకచోటకు చేరుస్తాయని, అప్పటికప్పుడు సృజనాత్మక ఆలోచనలను రేకెత్తిస్తాయని అన్నారు. సంప్రదాయ నృత్యంతో శ్రీకారం చుట్టుకున్న లిటరరీ ఫెస్ట్‌లో మినిమల్ టేల్, బ్లాగ్-ఎ-థాన్, షోస్ క్విజ్‌నోస్, జామ్, డిబాటల్, పొయట్రీ హబ్, స్క్రిప్ట్ క్రాఫ్ట్, పోస్టర్ మాస్టర్, కామిక్ టానిక్, క్వోట్ అప్ వంటి పలు విభిన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో న్యాయనిర్ణేతలుగా అధ్యాపకులు పాల్గొని విజేతలను ఎంపిక చేశారు. ముంబై నుంచి వచ్చిన సౌరబ్ పంత్ తన హాస్య చతురతతో అందరినీ కడుపుబ్బ నవ్వించారు.

నమూనా ఐక్యరాజ్యసమితి

గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు గీతం నమూనా ఐక్యరాజ్య సమితి (జీఎంయూఎన్)ను నిర్వహించనున్నట్టు విద్యార్థి ప్రతినిధులు ఈ వేడుకలలో ప్రకటించారు. జీఎంయూఎన్ ప్రచారం కోసం రూపొందించిన చిత్రాన్ని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య విడుదల చేశారు.

సంపూర్ణ పరిణితే ప్రగతికి సోపానం: గీతం ప్రొ వీసీ

పటాన్‌చెరు రూరల్ : చదువుతో పాటు క్రీడలు, సేవ, సాహిత్యం, కళలు వంటి ఇతరత్రా అంశాలలో కూడా విద్యార్థులు రాణించి సంపూర్ణ పరిణితి సాధించాలని, అది వృత్తి జీవితంలో ఎదుగుదలకు తోడ్పడుతుందని గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రొ వీసీ ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్ అన్నారు. మాదక ద్రవ్యాల వాడకాన్ని నిరోధించే లక్ష్యంతో కళాంజలి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీతం తరపున ఉత్సాహంగా పాల్గొని, విజయవంతం కావడానికి తమవంతు తోడ్పాటును అందించిన ఆరుగురు విద్యార్థులకు బుధవారం ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. ఏదైనా పనిని మనస్ఫూర్తిగా చేపట్టి, మన వంతు బాధ్యతను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వర్తించగలిగితే విజయం మన తలుపు తడుతుందని చెప్పారు. సామాజిక బాధ్యతగా పలు సంస్థలు చేపట్టిన కార్యక్రమంలో 200 మంది గీతం విద్యార్థులు పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేయడం శుభపరిణామమని, ఇటువంటి మరిన్ని ప్రయోజపకర కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అభిలాషించారు. విద్యార్థుల ఉత్సాహం చూసి తనతో సహా స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంజయ్, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఏ రామారావు, గీతం ఇన్నోవేషన్ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి.త్రినాథరావు, గీతం బాయిస్ హాస్టల్ డెప్యూటీ వార్డెన్ డాక్టర్ బెనర్జీ పాత్రుడు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఆయన వివరించారు. బీటెక్ విద్యార్థులు ఘట్టమనేని హేమంత్, విశాల్ చక్రరాజ్, ఎ.సాకేత్, ఎం.సంజీవ్, ఆర్.ప్రశాంత్, సాహితికి ప్రొ వీసీ ప్రశంసా పత్రాలను అందజేశారు.


ప్రశంసా పత్రాలను అందచేస్తున్న ప్రొ వీసీ

ఘనంగా తీజ్ ఉత్సవాలు



హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ తండాల్లో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ లావుడ్య తిరుపతినాయక్, వార్డు సభ్యులు తీజ్ పందిరి వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువతులు, చిన్నపిల్లలు గోధుమ నారును నెత్తిన ఎత్తుకుని గిరిజన దేవతలకు పూజలు నిర్వహించారు. చల్లంగ చూడాలని వేడుకున్నారు. అనంతరం మహిళలు నృత్యాలు చేస్తు సందడి చేశారు.





